తెలంగాణ
TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
వరంగల్ | శుక్రవారం-18- జూలై - 2025 | సంపుటి : 3 | సంచిక : 52 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in



# రైలు మార్గాలకు అనుమతి కోరిన సీఎం

- కేంద్ర ఐటీ, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి
- హైదరాబాద్ ఇప్పటికే పరిశోధనా సౌకర్యాలతో, సాంకేతిక నైపుణ్యం కలిగి ఉంది

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణలో సెమీ కండక్టర్ ప్రాజెక్టులకు త్వరగా అనుమతి ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ఐటీ, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కోరారు. రాష్ట్రంలో అధునాతన సౌకర్యాలు, పరిశోధన కేంద్రాలు ఉన్నందున మైక్రో ప్రాజెక్టులకు ఆమోదం తెలపాలని విజ్ఞప్తి చేశారు. రంగారెడ్డి జిల్లా ముచ్చెర్లలో హైటెక్ ఎలక్ట్రానిక్స్ పార్క్ ఏర్పాటుకు 2.0 పథకం కింద అనుమతి ఇవ్వాలని కోరారు. హైదరాబాద్ ఇప్పటికే పరిశోధనా సౌకర్యాలతో, సాంకేతిక నైపుణ్యం కలిగిన మానవ వనరులతో ముందంజలో ఉన్నదని సీఎం వివరించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా ఉద్యోగాలు, పెట్టుబడులు పెరగడంతోపాటు, దేశీయ టెక్నాలజీ రంగానికి తెలంగాణ కీలక కేంద్రంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రూ.8 వేల కోట్ల విలువైన రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్ట్‌కు త్వరగా అనుమతులు ఇవ్వాలని కోరారు. రీజినల్ రింగ్ రైలుతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య అనుసంధానత పెరగడంతో పాటు హైదరాబాద్ నగరంలోని ప్రధాన స్టేషన్లలో ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందని కేంద్ర మంత్రికి వివరించారు. రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టుతో గ్రామీణ పేదరికం తగ్గడంతో పాటు పట్టణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు.

2లో..

# కేసీఆర్ వచ్చి సూచనలు ఇస్తే స్వీకరిస్తాం



- కేసీఆర్ కుటుంబం కడుపు నిండా విషం పెట్టుకొని మాట్లాడుతోందని విమర్శ
- కేసీఆర్ అసెంబ్లీకి రావాలని సూచన
- తుమ్మిడిహట్టి ప్రాజెక్టు కోసం మహారాష్ట్రలో పర్యటిస్తానన్న రేవంత్ రెడ్డి

2లో..




# హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌పై ఈడీ చర్యలు

- ఎచ్‌సీఏలో ఆర్థిక అక్రమాలపై ఈడీ దృష్టి
- ఐదుగురు నిందితులపై ఈడీ కేసు నమోదు
- బీసీసీఐ నిధుల దుర్వినియోగంపై విచారణ
- నకిలీ పత్రాలు, టికెట్ల విక్రయాల మోసం

2లో..



# నాపై డ్రగ్స్ కేసు నమోదైందా..?

- దమ్ముంటే ఆధారాలు బయటపెట్టు..
- సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్
- రేవంత్ చేసిన నిరాధార ఆరోపణలకు వెంటనే క్షమాపణ చెప్పాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

చిట్ చాట్ పేరుతో రేవంత్ రెడ్డి ఢిల్లీలో చేసిన అడ్డగోలు వ్యాఖ్యలు, ఆరోపణలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి మీడియా చిట్ చాట్ పేరుతో నాపైన, ఇతరులపైన విషయం చిమ్మడం ఇదే మొదటిసారి కాదు.

2లో..

# కేసీఆర్ కుటుంబంపై కోర్టుకు వెళతాం

- బీఆర్ఎస్ పోవడం వల్లే ఫోన్ ట్యాపింగ్ బయటపడిరదన్న తీన్మార్ మల్లన్న
- ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడిన ప్రతి ఒక్కరినీ శిక్షించాలని డిమాండ్
- తన వద్ద ఉన్న ఆధారాలను సిట్ అధికారులకు అందించానని వెల్లడి



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

బీఆర్ఎస్ ప్రభుత్వం పోవడం వల్లే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం బయటపడిరదని లేకపోతే ఆ అరాచకం ఇప్పటికీ కొనసాగేదని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. కేసీఆర్ తో పాటు ఈ దారుణానికి పాల్పడిన ప్రతి ఒక్కరినీ శిక్షించాలని డిమాండ్ చేశారు. సిట్ పిలుపుతో తీన్మార్ మల్లన్న గురువారం విచారణకు హాజరయ్యారు. విచారణ సందర్భంగా మల్లన్న స్టేట్మెంట్ ను సిట్ అధికారులు నమోదు చేసుకున్నారు. విచారణ అనంతరం మీడియాతో తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ...

2లో..

# సీఎం రేవంత్‌కు కిషన్ రెడ్డి లేఖ..

- కేంద్ర మంత్రిత్వ శాఖ ప్రతిపాదనలపై సీఎం రేవంత్‌కు లేఖ
- రూ.10 వేల కోట్ల పెట్టుబడులు ఆశిస్తున్న పునరుత్పాదక ప్రాజెక్టులు
- సౌర విద్యుత్ ప్లాంట్లకు అనుకూల జోన్‌ల గుర్తింపు
- బ్యాటరీ స్టోరేజ్, పంప్డ్ స్టోరేజ్‌కు సహకారం అవసరం
- కేంద్ర-రాష్ట్ర భాగస్వామ్యంతో హరిత అభివృద్ధి లక్ష్యం



న్యూఢిల్లీ (తెలంగాణ ముచ్చట్లు):

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థలు ప్రతిపాదించిన పునరుత్పాదక ఇంధన (రెన్యూవబుల్ ఎనర్జీ) కార్యక్రమాలపై తెలంగాణ ప్రభుత్వ సహకారం కోరుతూ లేఖ రాశారు.

2లో..

# రేవంత్ రెడ్డి బలమైన, విజనరీ నాయకుడు

- సీఎంగా రేవంత్ పేరును ప్రకటించినప్పుడు అందరం కలిసి పని చేయాలని నిర్ణయించామన్న శ్రీధర్ బాబు
- ప్రజలకు ఏదో ఒకటి చేయాలనే తపన ఉన్న నేత రేవంత్ అని కితాబు
- సీఎం కావాలని ఎన్నో ఏళ్లుగా రేవంత్ కోరుకున్నారని వెల్లడి

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డిని పార్టీ హైకమాండ్ నిర్ణయించినప్పుడు జరిగిన పరిణామాలపై మంత్రి శ్రీధర్ బాబు ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన అభిప్రాయాలను పంచుకున్నారు. రేవంత్ పేరును హైకమాండ్ నిర్ణయించినప్పుడు అందరం కలిసి పని చేయాలని, ఆ నాయకుడికి అన్ని విధాలా సహాయ సహకారాలను అందించాలని ఆలోచించామని చెప్పారు. పార్టీ అధిష్ఠానం నిర్ణయాల మేరకే తామంతా నడుస్తామని అన్నారు.

2లో..



# బనకచర్ల వల్ల ఏపీకి లాభం లేదు: కవిత

- తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు స్పందించలేదన్న కవిత
- గోదావరి జలాలను ఏపీకి రేవంత్, ఉత్తమ్ అప్పజెప్పి వచ్చారని మండిపాటు
- బనకచర్లను తక్షణమే ఆపకపోతే న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరిక

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తీన్మార్ మల్లన్న తనపై చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు స్పందించలేదని ఆ పార్టీ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు తన దారికి రావాల్సిందేనని సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్లపై రెండు బిల్లులు పెట్టాలని తొలుత డిమాండ్ చేసింది తానేనని కవిత చెప్పారు. న్యాయ నిపుణులతో చర్చించిన తర్వాతే బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ నిర్ణయాన్ని సమర్థించినట్టు చెప్పారు.

2లో..



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# కేసీఆర్ వచ్చి సూచనలు ఇస్తే స్వీకరిస్తాం

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వానికి సూచనలు చేస్తే స్వీకరించడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషం పెట్టుకొని మాట్లాడుతోందని ఆరోపించారు. కేసీఆర్ మొదట అసెంబ్లీకి రావాలని సూచించారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టు కోసం మహారాష్ట్రలో పర్యటిస్తానని ముఖ్యమంత్రి వెల్లడిరచారు. రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగాలు ఇచ్చి తీరుతామని అన్నారు. బతుకమ్మ చీరలు, కేటీఆర్ కిట్ మినహా పాత పథకాలన్నీ అమల్లోనే ఉన్నాయని స్పష్టం చేశారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖలు రాయడం ఆపేసి, ఒక ప్రణాళికతో ముందుకు రావాలని సూచించారు. తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డితో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన పేర్కొన్నారు.






# హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌పై ఈడీ చర్యలు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌లో జరిగిన ఆర్థిక అక్రమాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఫోకస్ చేసింది. ఈ క్రమంలోనే తాజాగా ఐదుగురు వ్యక్తులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ కేసు ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ నమోదు చేసింది. ఈ కేసులో అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు, కోశాధికారి శ్రీనివాసరావు, సీఈఓ సునీల్ కాంటే, శ్రీచక్ర క్రికెట్ క్లబ్ సెక్రటరీ రాజేందర్ యాదవ్, అధ్యక్షురాలు కవిత యాదవ్‌లపై ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసు ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ సెక్షన్ల కింద నమోదైంది. గతంలోకు సంబంధించి నమోదైన రెండు కేసులను కలిపి, ఈడీ కొత్తను రిజిస్టర్ చేసింది. బీసీసీఐ నుంచికు వచ్చిన నిధులలో భారీగా మనీలాండరింగ్ జరిగినట్లు ఈడీ అనుమానిస్తోంది. ఈ నిధుల దుర్వినియోగం, అక్రమ లావాదేవీలపై లోతైన దర్యాప్తు చేపట్టేందుకు ఈడీ సిద్ధమైంది. ఈ కేసులో నిందితులను కస్టడీలోకి తీసుకుని విచారించేందుకు ఈడీ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ప్రస్తుతం ఈ ఐదుగురు నిందితులు తెలంగాణ సీఐడీ కస్టడీలో ఉన్నారు. సీఐడీ విచారణ పూర్తయిన వెంటనే ఈడీ వారిని తమ కస్టడీలోకి తీసుకుని మరింత లోతుగా దర్యాప్తు చేయనుంది. ఆర్థిక అక్రమాలు, నకిలీ పత్రాల సృష్టి, ఐపీఎల్ టికెట్ల అక్రమ విక్రయాలు, ఆటగాళ్ల ఎంపికలో అవకతవకలు వంటి ఆరోపణలు ఈ కేసును మరింత సంక్లిష్టంగా మార్చాయి. జగన్‌మోహన్ రావు అధ్యక్షుడిగా ఎన్నిక కావడానికి నకిలీ పత్రాలను ఉపయోగించారని, శ్రీచక్ర క్రికెట్ క్లబ్‌ను అక్రమంగా ఏర్పాటు చేశారని ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంపై తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ సీఐడీకి ఫిర్యాదు చేసింది. దీని ఆధారంగా ఈడీ ఈ కేసులో జోక్యం చేసుకుంది.

# కేసీఆర్ కుటుంబంపై కోర్టుకు వెళతాం

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ ప్రభుత్వం తనతో పాటు పలువురి ఫోన్లను ట్యాప్ చేసిందని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కు సంబంధించి తన వద్ద ఉన్న ఆధారాలను అధికారులకు అందించానని తన వద్ద మరికొంత సమాచారం ఉందని, అది త్వరలోనే అధికారులకు పంపిస్తానని చెప్పారు. అవసరమైతే మరోసారి పిలుస్తామని అధికారులు చెప్పారని తెలిపారు. వ్యక్తిగత హక్కులను హరించిన కేసీఆర్ కుటుంబంపై, అప్పటి అధికారులపై చర్యల కోసం కోర్టులను ఆశ్రయిస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ కూడా ఫోన్ ట్యాపింగ్ బాధితుడేనని ఈ ప్రభుత్వంలో అలాంటి దుర్మార్గాలు జరగవనే సంకేతాలను ప్రజలకు ముఖ్యమంత్రి ఇవ్వాలన్నారు. ఈ కేసులో సిట్ ఏ మేరకు న్యాయం చేయగలదో చూస్తామన్నారు.





## రేవంత్ రెడ్డి బలమైన, విజనరీ నాయకుడు

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్ రెడ్డి మంచి నాయకుడని, ప్రజలకు ఏదో ఒకటి చేయాలనే తపనతో ఉన్నారని చెప్పారు. గత ఏడాదిన్నర కాలంగా రేవంత్ ను దగ్గరగా ఉండి చూస్తున్నామని... ఒక బలమైన, విజనరీ నాయకుడి లక్షణాలు రేవంత్ లో కనిపిస్తున్నాయని కితాబునిచ్చారు. సీఎం కావాలని ఎన్నో ఏళ్లుగా రేవంత్ కోరుకున్నారని... ఆ లక్ష్యాన్ని చేరుకోవడానికి పట్టుదలతో శ్రమించారని తెలిపారు. దానికి తోడు ఆయన ప్లానింగ్, టైమ్, అవకాశాలు అన్నీ కలిసి వచ్చాయని చెప్పారు. ఇచ్చిన హామీలను ఒకటి తర్వాత మరొకటి పూర్తి చేసే పనిలో తాము ఉన్నామని తెలిపారు. ఆ లక్ష్య సాధనలో అనేక పాలసీ నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు.

## బనకచర్ల వల్ల ఏపీకి లాభం లేదు: కవిత

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర జలశక్తి మంత్రితో తెలంగాణ, ఏపీ ముఖ్యమంత్రుల సమావేశంలో పండుగ వాతావరణం కనిపించిందని విమర్శించారు. ఈ సమావేశంలో తొలి చర్చ బనకచర్ల అంశంపైనే జరిగిందని... గోదావరి జలాలను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏపీకి అప్పజెప్పి వచ్చారని మండిపడ్డారు. టెలిమెట్రీలను ఏర్పాటు చేసే అంశంలో విషయం లేదని కానీ రేవంత్ రెడ్డి దాన్ని తమ విజయంగా చెప్పుకుంటున్నారని విమర్శించారు. బనకచర్ల వల్ల ఏపీకి కూడా ఉపయోగం లేదని... కేవలం కాంట్రాక్టర్ల కోసమే కుట్రపూరితంతా ఆ ప్రాజెక్టును చేపడుతున్నారని ఆరోపించారు. బనకచర్లను తక్షణమే ఆపకపోతే తెలంగాణ జాగృతి న్యాయ పోరాటం చేస్తుందని హెచ్చరించారు.







# రైలు మార్గాలకు అనుమతి కోరిన సీఎం

(మొదటి పేజీ తరువాయి)

దీంతోపాటు కాజీపేటలో రైల్వే డివిజన్ ఏర్పాటు చేసి, ప్రయాణికులకు వేగవంతమైన సేవలు అందించాలన్నారు.

**రీజినల్ రింగ్ రైలు, డ్రైపోర్ట్ అను సంధానం**

రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టు గ్రామీణ, పట్టణ ప్రాంతాల అనుసంధానాన్ని పెంచి, హైదరాబాద్‌లో రద్దీ తగ్గిస్తుందని సీఎం తెలిపారు. హైదరాబాద్ డ్రైపోర్ట్ నుంచి బందరు ఓడరేవుకు రైలు మార్గం మంజూరు చేయాలని కోరారు. ఈ మార్గం ఔషధాలు, ఎలక్ట్రానిక్స్, ఆహార ఉత్పత్తుల ఎగుమతులకు ఉపయోగపడుతుందని వివరించారు.

**రైలు మార్గాలకు అనుమతి కోరిన సీఎం**

ఇందులో భాగంగా వికారాబాద్ కృష్ణా (122 కి.మీ. అంచనా వ్యయం రూ.2,677 కోట్లు), కల్వకుర్తి మాచర్ల (100 కి.మీ. అంచనా వ్యయం రూ.2 వేల కోట్లు), డోర్నకల్ గద్వాల (296 కి.మీ. అంచనా వ్యయం రూ.6,512 కోట్లు), డోర్నకల్ మిర్యాలగూడ (97 కి.మీ. అంచనా వ్యయం రూ.2,184 కోట్లు) మార్గాలను వంద శాతం రైల్వే శాఖ వ్యయంతో మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఈ మార్గాలు రాష్ట్రంలో అనుసంధానత, పారిశ్రామిక, వ్యవసాయ ఎగుమతులకు ఎంతో దోహదపడతాయని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఎంపీలు పోరిక బలరాం నాయక్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, కుందూరు రఘువీర్ రెడ్డి, రామ సహాయం రఘురామరెడ్డి, సురేశ్ షెట్కార్ కూడా హాజరయ్యారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి సంజయ్ కుమార్, ఆర్ అండ్ బీ కార్యదర్శి వికాస్ రాజ్, డాక్టర్ గౌరవ్ ఉప్పల్ కూడా ఈ భేటీలో ఉన్నారు.

# నాపై డ్రగ్స్ కేసు నమోదైందా..?



(మొదటి పేజీ తరువాయి)

కేవలం ముఖ్యమంత్రి కార్యాలయానికి గౌరవం ఇచ్చి ఇప్పటివరకు సంయమనం పాటించాను అని కేటీఆర్ తెలిపారు. డ్రగ్స్ కేసులో నాపై విచారణ జరుగుతుందని రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకి ఆధారం ఏమిటో చెప్పాలి. నాపైన ఏమైనా కేసు నమోదైందా? కనీసం అణువంత రుజువైనా ఉన్నదా? ముఖ్యమంత్రికి దమ్ముంటే దొంగ చాటుగా చేసిన వ్యాఖ్యలపై ఆధారాలు బయటపెట్టాలని సవాల్ విసురుతున్నాను. లేకుంటే తాను చేసింది చౌకబారు, చిల్లర వ్యాఖ్యలు అని ఒప్పుకోవాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో నాతో ముఖాముఖి చర్చకు వచ్చే దమ్ములేక ఢిల్లీ వరకు ప్రయాణం చేసి మరీ రేవంత్ రెడ్డి నాపై బురద జల్లుతున్నాడు. కేవలం చట్టం పరిధి నుంచి న్యాయస్థానాల పరిధి నుంచి తప్పించుకోవడానికే ముఖ్యమంత్రి చిట్‌చాట్‌ల పేరుతో దొంగచాటు మాటలు మాట్లాడుతున్నాడు. పిరికి దద్దమ్మలా చిట్‌చాట్‌ల పేరుతో నా వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నాడు. వీటన్నింటినీ ఇకపై సహించేది లేదు.. రేవంత్ రెడ్డి చేసిన అసత్యపూరిత, దురుద్దేశపూర్వక నిందలకు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. రేవంత్ తాను చేసిన నిరాధార ఆరోపణలకు వెంటనే క్షమాపణ చెప్పాలి. లేదంటే పర్యావసనాలు ఎదుర్కోవాల్సి వస్తుంది అని కేటీఆర్ హెచ్చరించారు.

# సీఎం రేవంత్‌కు కిషన్ రెడ్డి లేఖ..

(మొదటి పేజీ తరువాయి)



బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు, ముఖ్యంగా కోల్ ఇండియా లిమిటెడ్, నేవేలీ లిగ్నయిట్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం కుదుర్చుకుని, సౌర, పవన విద్యుత్ ప్లాంట్లు, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు , బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ వంటి కీలకమైన పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టులు వచ్చే మూడేళ్లలో దాదాపు రూ.10 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్శించనున్నాయన్నారు కేంద్రమంత్రి.

**కీలకమైన ప్రతిపాదనలు:**

తెలంగాణలోని అధిక సౌరవిద్యుదుత్పత్తి సామర్థ్యం గల జోన్‌లను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను అభివృద్ధి చేయడం.

గ్రిడ్ స్టెబిలిటీ, ఎనర్జీ రిలయబిలిటీలను మరింత పెంచేలా అత్యాధునిక బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ (%దీజుూా%)ను అభివృద్ధి చేయడం.


క్రిటికల్ బ్యాలెన్సింగ్ కెపాసిటీని అందించేందుకు పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ఏర్పాటుకు సాధ్యాసాధ్యాల అధ్యయనం, అమలు.

ప్రాజెక్టు అమలును వేగవంతం చేయడానికి, స్థానిక ఆర్థిక ప్రయోజనాలను పెంచడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలతో లేదా బొగ్గు కంపెనీలు స్వతంత్ర ప్రాతిపదికన జాయింట్ వెంచర్ మోడల్స్ ఏర్పాటు చేయడం.

ఈ ప్రతిపాదనలు, ప్రాజెక్టులకు భూసేకరణ, భూకేటాయింపు కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మద్దతు అవసరమని కేంద్రమంత్రి లేఖలో పేర్కొన్నారు.

ఈ ప్రాజెక్టులు విజయవంతంగా అమలుకావడానికి రాష్ట్ర ప్రభుత్వం, సీపీఎస్‌యూల మధ్య నిర్మాణాత్మక భాగస్వామ్యం, సరైన సమన్వయం అత్యంత అవసరమని వెల్లడిరచారు. ఇందుకోసం ముఖ్యమంత్రి ప్రత్యేకమైన చొరవతీసుకోవాలని కోరుతున్నామన్నారు. పునరుత్పాదక విద్యుదుత్పత్తిలో తెలంగాణ సామర్థ్యాన్ని గుర్తిస్తూ రాష్ట్రంలో హరితాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణమైన చిత్తశుద్ధితో సహకారం అందిస్తోందని చెప్పారు. ఇది రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. భారతదేశ సుస్థిర విద్యుత్ వ్యవస్థలో తెలంగాణ పాత్ర కీలకం కానున్న సందర్భంలో ఈ ప్రాజెక్టుల ప్రాధాన్యత మరింత పెరగనుందన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటుగా ఆత్మనిర్భరతతో కూడిన భవిష్యత్‌ను ఏర్పర్చుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నిర్మాణాత్మక సహకారం అవసరమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
శుక్రవారం-18- జూలై 2025

## గాయపడ్డ ఖమ్మం టూ వీలర్ మెకానిక్‌కు ఆర్థిక సాయం

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**


ఖమ్మం కార్పొరేషన్ నందు టూ వీలర్ మెకానిక్ గా గత 30 సంవత్సరాలుగా మెకానిక్ వృత్తిలో కొనసాగుతున్న బోజడ్ల నాగేశ్వరరావు గత 20 రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో ఎడమ చేయి పై భాగాన ఫ్యాచర్ అయినది డాక్టర్లు సూచనల మేరకు దాదాపుగా మూడు నెలలు విశ్రాంతి అవసరమని చెప్పినారు మెకానిక్ యూనియన్ కమిటీ ఆధ్వర్యంలో నాగేశ్వరావు కి పదివేల రూపాయలు చెక్కును ఖమ్మం ట్రాఫిక్ సిఐ బెల్లం సత్యనారాయణ చేతుల మీదుగా పదివేల రూపాయలు చెక్కును అందించడం జరిగింది అలానే సిఐ సత్యనారాయణ మాట్లాడుతూ ఖమ్మంలో మెయిన్ రోడ్ లో ఉన్న మెకానిక్ షాపులు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూడాలని మరియు అదే విధంగా మెకానికులందరూ కలిసికట్టుగా ఉంటే ఏ ఆపద వచ్చినా ఆదుకోవచ్చని వారు కోరినారు అదేవిధంగా యూనియన్ జిల్లా అధ్యక్షుడు వంగాల కొండలరావు మాట్లాడుతూ ఖమ్మం పట్టణంలో ఇప్పటివరకు మెకానిక్ కుటుంబాలకు 10 లక్షల 25 వేల రూపాయలు అందించడం జరిగింది అదేవిధంగా ప్రతి యొక్క మెకానిక్ కూడా యూనియన్ సభ్యత్వం కలిగి ఉండాలని అలా ఉన్న యడల మెకానికులకు ఏ ఆపదలు వచ్చినా యూనియన్ అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఖమ్మం టూ విల్లర్ మెకానిక్ యూనియన్ పట్టణ సలహాదారుడు షేక్ హామీదు, ఉపాధ్యక్షుడు తట్టుకోనూరి బ్రహ్మాచారి, సహాయ కార్యదర్శి గడ్డం లాలయ్య, ప్రచార కార్యదర్శులు తూము సత్యం, ఎర్రోజు నరేష్, షేక్ షాందు, ఉపేందర్ మహంకాళి చారి ,సతీష్, నరేష్ తదితరు మెకానిక్ సోదరులు పాల్గొన్నారు



## గ్రంథాలయ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన వీరబాబు

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా పసుపులేటి వీరబాబు గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులుగా, పలు నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ కార్యకలాపాల ఇన్చార్జిగా, కొత్తగూడెం ములుగు నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ బాధ్యునిగా, ఎమ్మెల్సీ ఎన్నికల జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పలు హోదాల్లో పనిచేశారు. కాంగ్రెస్ పార్టీ విధేయుడినిగా పేరున్న ఆయనను గ్రంథాలయ చైర్మన్ గా నియమిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసిన విషయం విధితమే. జిల్లా గ్రంథాలయ కార్యదర్శి కరుణ కుమారి ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందించి ఘన స్వాగతం పలకడం తో పాటు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె వీరబాబుకు జిల్లా గ్రంథాలయ ఉద్యోగులను పరిచయం చేశారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రంథాలయాలను త్వరలో పరిశీలిస్తానని, ఆయా గ్రంథాలయాల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వానికి విన్నవించి పరిష్కరించే దిశగా కృషి చేయనున్నట్లు తెలిపారు. గ్రంథాలయాలు ప్రత్యక్ష దేవాలయాలతో సమానమని, అలాంటి దేవాలయాలను సంపూర్ణంగా తీర్చిదిద్ది ఉద్యోగులు సిబ్బంది సహాయ సహకారాలతో రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుపుతానని తెలిపారు. అంతా కలిసిమెలిసి పని చేద్దామని, పోటీ పరీక్షలకు సిద్ధపడే వారికి పాఠకులకు అనుకూలమైన వాతావరణాన్ని గ్రంథాలయాల్లో మరింతగా ఏర్పాటు చేద్దామని తెలిపారు. రాబోయే రోజుల్లో గ్రంథాలయాల పరిరక్షణకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ ఇంచార్జ్ ఎం నవీన్ కుమార్, గ్రంథ పాలకులు జి. మణి మృదుల, నాగన్న, మధుబాబు అశ్వరావుపేట నియోజకవర్గ బీసీ సంఘం యువజన అధ్యక్షులు పల్లె వరప్రసాద్, లక్ష్మీదేవి పల్లి మండలం కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు జల్లారపు ఈశ్వర్, భద్రాద్రి బీసీ సంఘం ఉపాధ్యక్షులు బండి శ్రీకాంత్ గౌడ్, లక్ష్మీదేవి పల్లి మండలం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు లావుడియా నరేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## మల్లూరు కుటుంబాన్ని పరామర్శించిన సీపీఎం నేతలు!

**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**

సీనియర్ జర్నలిస్టు, సీపీఎం అనుబంధ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్, తెలుగుదేశం సీనియర్ నేత మల్లూరు మోహన్ రావుల తండ్రి మల్లూరు వెంకట సత్యనారాయణ ఈ నెల 09 న అనారోగ్యంతో మరణించారు.

విషయం తెలుసుకున్న సత్తుపల్లి పట్టణ సీపీఎం కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు,డివిజన్ నాయకులు రావుల రాజబాబు, పాకలపాటి ఝాన్సీ,మోరంపూడి వెంకటరావులు గురువారం నాడు సత్తుపల్లి లో గల మల్లూరు నివాసం లో చంద్రశేఖర్,మోహన్ రావు లను వారి తల్లి పద్మావతి ను పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించారు. మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ముందుగా సత్యనారాయణ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

# సాగునీటి విడుదలలో నిర్లక్ష్యం

## కడియం శ్రీహరిపై తాటికొండ రాజయ్య విమర్శ



**స్టేషన్ ఘనపూర్, తెలంగాణ ముచ్చట్లు:**

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని ధర్మసాగర్, స్టేషన్ ఘనపూర్, అశ్వరావుపల్లి రిజర్వాయర్లలో తగినంత నీరు ఉండగా కూడా రైతులకు సాగునీరు విడుదల చేయకపోవడం ప్రభుత్వ విధానాలపై ప్రశ్నలు తలెత్తిస్తోంది. ఈ నిర్లక్ష్యానికి స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి మరియు అధికారులు బాధ్యులని మాజీ ఉప ముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే డా. తాటికొండ రాజయ్య ఆరోపించారు.

రైతులు ఇప్పటికే పంటల సాగు విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అయినా ఎమ్మెల్యే కడియం శ్రీహరికి రైతుల పట్ల గానీ, ప్రజల పట్ల గానీ ఎటువంటి బాధ్యతా భావం లేదని విమర్శించారు. ప్రజల అవసరాలను పక్కనపెట్టి, స్వార్థ ప్రయోజనాల కోసం వ్యవహరిస్తున్న తీరును ఆయన తీవ్రంగా తప్పుబట్టారు.

ఇప్పటికైనా అధికారులు, ఎమ్మెల్యే స్పందించి సాగునీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇలా జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల కోసం ఉద్యమం చేస్తామని, పోరాటాన్ని ఆపేది లేదని హెచ్చరించారు.రైతుల జీవనాధారమైన సాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాల్సిందిగా ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను డా. తాటికొండ రాజయ్య డిమాండ్ చేశారు.

# విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయండి

- రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలి.
- వామపక్ష విద్యార్థి సంఘం నాయకులు.

**హసన్ పర్తి, తెలంగాణ ముచ్చట్లు:**



విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని జూలై 23న నిర్వహించబోయే పాఠశాలలు, జూనియర్ కళాశాలల బంధు విజయవంతం చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని,ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని, రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. ఈనెల 23వ తేదీన వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు, జూనియర్ కళాశాలల బంధు నిర్వహిస్తున్నట్లు వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ప్రకటించారు. ప్రైవేటు, కార్పొరేటు విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని, విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించాలని,ఖాళీగా ఉన్న టీచర్స్, ఎంఈఓ, డీఈవో పోస్టులను భర్తీ చేయాలని సూచించారు. ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని పెండింగ్ స్కాలర్షిప్ లను విడుదల చేసి అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలకు మౌలిక సదుపాయాలు కల్పించి నిధులను కేటాయించాలని అన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలు విడుదల చేయాలని విద్యార్థులకు ఆర్టీసీలో ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని ఎన్ఈపి 2020 తెలంగాణలో అమలు చేయకుండా అసెంబ్లీ లో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. 23న తలపెట్టిన విద్యాసంస్థల బందును విద్యార్థులు,మేధావులు, కవులు,కళాకారులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ భవిష్యత్ కార్యాచరణ ప్రకటించారు. 18 రోజున అంబేద్కర్ జంక్షన్ లో ఉదయం 11 గంటలకు పోస్టర్ ఆవిష్కరణ, 19న కాళోజి జంక్షన్లో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం, 21న బంద్ జయప్రదం కోరుతూ జిల్లా వ్యాప్త విద్యాసంస్థలకు విద్యార్థి సంఘాల రిప్రెంటేషన్ అందజేత,23న విద్యాసంస్థల బంధువులు నిరసిస్తూ భారీ బైక్ ర్యాలీ నిర్వహించబడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాష బోయిన సంతోష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రంజిత్, ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర కన్వీనర్ మా సావిత్రి, పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షురాలు అనూష, ఏ ఎస్ బి హనుమకొండ జిల్లా కన్వీనర్ రోహిత్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్, సాయికుమార్, మల్లేష్, బి రెడ్డి జస్వంత్ రాహుల్ గణేష్,రాజు, బాలకృష్ణ,వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ ప్రభుత్వానికి, అధికారులకు సహకరించాలి

- ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందించడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం.
- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు.

**హసన్ పర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధి పనులలో భాగంగా గురువారం రోజున నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ రెండో డివిజన్ గుండ్ల సింగారం, బంజారా కాలనీ,పోలీస్ కాలనీలో 40 లక్షల రూపాయల సాధారణ నిధులతో అంతర్గత రోడ్లు, సైడ్ డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనమైన గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా దశలవారీగా నిర్ణీత సమయంలో పూర్తి చేస్తామని అన్నారు. నిత్యం వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం, నూతన ఆవిష్కరణలు, అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించి ముందుకు వెళ్తానని పార్టీలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తూ అర్హులైన పేదలకు న్యాయం కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగుతుందని అన్నారు. ఆరోగ్యశ్రీ పథకంను 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రవి నాయక్, డివిజన్ అధ్యక్షుడు పొన్నాల రఘు,పాక్స్ చైర్మన్ మెరుగు రాజేష్ గౌడ్,



బానోతు కల్పనా సింగులాల్, అనిల్ రెడ్డి, మండల అధ్యక్షుడు మాదాసి అజయ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పుట్ట తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## గౌతమ్ పోట్రు(ఐ.ఏ.ఎస్)ని ఘనంగా సన్మానించిన ఐఎన్టీయూసీ బృందం!

**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**

సత్తుపల్లి పట్టణం సింగరేణి సంస్థలో డైరెక్టర్ (పర్సనల్, అడ్మినిస్ట్రేషన్,వెల్ఫేర్) గా నియమించబడి, మొదటిసారి సత్తుపల్లి విచ్చేసిన గౌతమ్ పోట్రు(ఐ.ఏ.ఎస్) ని మర్యాదపూర్వకంగా కలిసిన సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టీయూసీ) సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతి కుమార్ మరియు ఐఎన్టీయూసీ బృందం. గౌతమ్ నీ పూల బొకేతో స్వాగతించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తీగల క్రాంతికుమార్ మాట్లాడుతూ, సింగరేణి సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యం సాధించుటకు ఐఎన్టీయూసీ యూనియన్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలియజేశారు. అదేవిధంగా సింగరేణిలోనే సత్తుపల్లి నుండి అత్యధికంగా సుమారు 15 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా జరుగుతుందని ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా ఉద్యోగుల పలు సమస్యల పరిష్కారానికి సత్తుపల్లిలో జనరల్ మేనేజర్ నియామకం చేపట్టాలని, జనరల్ మేనేజర్ కార్యాలయం ఏర్పాటు చేయాలని, ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన పి.వి.ఎన్ కాలనీలో మౌలిక వసతులు మెరుగుపరచాలని, ముఖ్యంగా కమ్యూనిటీ హాల్, స్విమ్మింగ్ పూల్, ఓపెన్ జిమ్ మరియు భద్రతా నిమిత్తం సెక్యూరిటీ చెక్ పోస్ట్ ఏర్పాటు, పలు సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామారావు (ఫిట్ సెక్రటరీ, జే.వి.ఆర్ ఓసి), బాలాజీ (ఫిట్ సెక్రటరీ, కిష్టారం ఓసి), నాగేశ్వరరావు (ఫిట్ సెక్రటరీ, జే.వి.ఆర్ సి.హెచ్.పి) నాయకులు కిషన్ రావు, రఫీ, రషీద్, నాగేందర్, శ్రీనివాసరావు, శ్రీధర్, మోసిన్ ఇతర ముఖ్య నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## ధూప దీప నైవేద్య అర్చక సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా శఠగోపం శ్రీనివాసచార్యులు

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ రాష్ట్ర ధూప దీప నైవేద్య అర్చక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా శటగోపం శ్రీనివాస చార్యులు ఏకీగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం హైదరాబాద్ లో జరిగిన సమావేశంలో రాష్ట్ర కమీటీని ప్రకటించడం కోసం రాష్ట్ర అధ్యక్షులు పెరంబుదూరు శ్రీకాంత్ స్వామి,జె ఎస్ సి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గంగు ఉపేంద్ర శర్మ సమక్షంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వాసి శఠగోపం శ్రీనివాసచార్యులు, రాష్ట్ర ముఖ్య సలహాదారుగా మడపతి బుచ్చి లింగం సమన్వయకర్తగా బాలకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. అనంతరం మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులుగా సాయి రాఘవేంద్ర శర్మ, వనపర్తి జిల్లా అధ్యక్షులుగా మున్ననూరు వెంకటయ్య చారి, గద్వాల జిల్లా అధ్యక్షులుగా తిరునగరి నరేంద్ర చార్యులు, నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులుగా దుర్గి శ్రీకాంత్ శర్మ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. అనంతరం వివిధ జిల్లా అధ్యక్షులు ఆయ ఆయా నియోజకవర్గాలు, మండలాలలో కమీటీలను వేయాలని తీర్మానించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల నిర్వహణలో భాగంగా ధూప దీప నైవేద్య అర్చకుల సంఘం యొక్క బాధ్యతతో వారి ఆర్థిక ఇతరత్రా సౌకర్యాలు కల్పించడం కోసం ప్రతి గ్రామం నుండి సభ్యులు కావాలని ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య సలహాదారు మడపతి బుచ్చిలింగం కోరారు.



తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ | తెలుగు దిన పత్రిక

# వనపర్తి పట్టణ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి

- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**



గురువారం జిల్లా కేంద్రంలోని రెండవ వార్డులో ఎమ్మెల్యే మేఘారెడ్డి మార్నింగ్ వాక్ చేశారు.వార్డులోని ప్రజలతో కలివిడిగా తిరుగుతూ వారి యోగక్షేమాలు, వార్డులోని సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కేవలం 19 నెలల్లోనే అనేక ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, అందులో భాగంగానే పేదలకు రేషన్ కార్డులు ఇవ్వడం, రేషన్ కార్డులతో పాటు సన్నబియ్యం పంపిణీ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల పై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. ఒక్క వనపర్తి నియోజకవర్గంలోనే 3500 ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు అందించడం కాంగ్రెస్ ప్రభుత్వం ఘనత అని అన్నారు.గతంలో కొన్ని బిల్డింగ్స్ కట్టి అదే అభివృద్ధి అని ప్రజలను నమ్మించే ప్రయత్నం చేశారని, ప్రజలు మాత్రం కర్రు కాల్చి వాత పెట్టి ఇంట్లో కూర్చోబెట్టారని గుర్తు చేశారు.ప్రజలకు కనీస అవసరాలు అయినా మౌలిక వసతులు కూడా గత ప్రభుత్వం కల్పించలేదని విమర్శించారు.రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ఇప్పటికే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు, దాదాపు లక్ష యాభై వేల ప్రైవేటు ఉద్యోగాల నియామకాలు చేశామని, ఒక ప్రణాళికబద్ధంగా నియామకాలు చేయడం వల్ల ఒక్క పొరపాటు కూడా జరగలేదని అన్నారు. పైరవీలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో తావు లేదన్నారు. మార్నింగ్ వాక్ చేయడం అంటేనే ప్రజల కష్టసుఖాలు తెలుసుకొని వాటిని పరిష్కరించడం అని, భవిష్యత్తులో కూడా ఈ కార్యక్రమాన్ని ఇలాగే కొనసాగించి ప్రజలను నేరుగా కలుసుకొని వారి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు .ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్, మున్సిపల్ మాజీ చైర్మన్ పుట్టపాకల మహేష్, స్థానిక తాజా మాజీ కౌన్సిలర్ రమాదేవి, మధుసూదన్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, బొంబాయి మన్నెంకొండ, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన మోజర్ల ఉద్యానవన కళాశాల ఎన్ఎస్ఎస్ శిబిరం

- వారం రోజులపాటు శిబిరానికి గ్రామస్తుల సహకారం అభినందనీయం
- సహకరించిన గ్రామస్తులకు సన్మానించిన కళాశాల విద్యార్థులు

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**




పెద్దమందడి మండలం మోచర్ల ఉద్యానవన కళాశాల ఆధ్వర్యంలో వారం రోజుల పాటు ఎన్ఎస్ఎస్ శిబిరం గురువారంతో ముగిసింది. గురువారం మోజర్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో ముగింపు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వారం రోజులపాటు శిబిరానికి సహకరించిన వనపర్తి మార్కెట్ యాడ్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మోజర్ల గ్రామ మాజీ సర్పంచ్ , జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి గట్టు మన్నెం ను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. వారం రోజులపాటు నిర్వహించిన శిబిరంలో మాదక ద్రవ్యాలు, మత్తు పానీయాలు సేవించుట, పచ్చదనం పరిశుభ్రత, స్వచ్ఛభారత్, రక్తదానం మొదలైన అంశాల పట్ల మద్దిగట్ల మోజర్ల గ్రామాల ప్రజలకు ఉద్యానవన కళాశాల విద్యార్థులు అవగాహన కల్పించారు. పరిశుభ్రం ద్వారా కలిగే నష్టాలు, వాటి నివారణ చర్యల గురించి, ఉద్యానవన కళాశాల ఆచార్యులు శ్రీమతి విద్యా, శ్రీ భాస్కర్, పాఠశాలకు విచ్చేసి విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మోజర్ల గ్రామానికి చెందిన గట్టు మన్యం జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి ని, ఎన్ఎస్.ఎస్.శ్రీమతి విద్యా, భాస్కర్, సిబ్బంది, ఘనంగా ఉద్యానవన గత ఆరు రోజులనుండి నిర్వహించిన మోజర్లమదిగట్ల లో చురుగ్గా పాలుగోన్నందుకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో, అసోసియేషట్ దిన్ డాక్టర్.పి.సైదయ్య, డాక్టర్. అసోసియేషట్ ప్రొపెసర్ షహనాజ్, ఎన్. ఎస్. ఎస్. ఆఫీసర్లు డాక్టర్.జి.విద్య , కె. భాస్కర్, మరియు, కళాశాల విద్యార్థులు,గ్రామస్తులు పాలుగోన్నారు.

# హెచ్ఐవి నివారణకు అవగాహనే ఆయుధం

- అంగన్వాడీ ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమం

**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు:**

హెచ్ఐవి సంక్రమణలను తగ్గించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించడంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందితో పాటు అంగన్వాడీ ఉపాధ్యాయులు ముఖ్య భూమిక పోషించాలంటూ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ అప్పయ్య పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో హనుమకొండ కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు, అధికారి స్థాయి కార్యకర్తలకు అవగాహన శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ మదన్ మోహన్ రావు అధ్యక్షత వహించగా, జిల్లా వైద్య అధికారి డాక్టర్ అప్పయ్య, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి జయంతి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ, అంగన్వాడీ కార్యకర్తలు ప్రజలతో నిత్యం సన్నిహితంగా ఉండే వారనీ, వారే ఆరునెలల పాపలు నుంచి పండింటి మహిళల వరకూ ప్రతి కుటుంబాన్ని చేరగలవనీ అన్నారు. వారు ఈ శిక్షణలో నేర్చుకున్న విషయాలను ఇంద్రకీల ప్రాజెక్టు, పట్టణ మహిళా అభివృద్ధి సంస్థ వంటి మహిళా సంఘాల సమావేశాల్లో, కిశోర బాలికల సమావేశాల్లో, అంగన్వాడీ కేంద్రాల దినచర్యల్లో వివరించాలని కోరారు. ముఖ్యంగా గర్భిణులు మూడవ నెల, తొమ్మిదవ నెల నాటికి తప్పనిసరిగా హెచ్ఐవి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి జయంతి మాట్లాడుతూ, తల్లులు, పిల్లలకు పోషకాహారం, ఆరోగ్యంపై అందిస్తున్న సహకారం మాదిరిగా, హెచ్ఐవి నివారణలో భాగంగా కూడా అంగన్వాడీ కార్యకర్తలు కలిసి పని చేయాలన్నారు. ప్రజారోగ్య దినోత్సవాల్లో, శాఖల మధ్య సమావేశాల్లో ఈ విషయాలపై చర్చలు జరపాలని తెలిపారు. అదనపు జిల్లా వైద్య అధికారి డాక్టర్ మదన్ మోహన్ రావు జిల్లాలో హెచ్ఐవి ప్రబలించిన ప్రాంతాలు, సంక్రమణ ముప్పు గల సమూహాలు, ప్రభుత్వ మరియు స్వచ్ఛంద సంస్థల సహకారంతో చేపట్టిన కార్యక్రమాలను వివరించారు.జిల్లా ఎయిడ్స్ నివారణ విభాగం ప్రణాళికాధికారి స్వప్న మాధురి, హెచ్ఐవి పరీక్షా కేంద్రాల పరిశీలకుడు రామకృష్ణ లు హెచ్ఐవి వ్యాప్తి మార్గాలు, పరీక్షలు, చికిత్స విధానాలు, తల్లుల నుండి శిశువులకు వ్యాపించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అపోహలు గురించి వివరించారు.

మానవ అక్రమ రవాణా విభాగ అధికారి శ్యామ్ సుందర్ మాట్లాడుతూ, మానవ అక్రమ రవాణా, పురుష సంబంధిత వ్యాపారాలలో నెట్టబడిన మహిళల్లో హెచ్ఐవి వ్యాప్తి అధికంగా ఉంటుందని చెప్పారు. శిశువులు, బాలికలు, శ్రమ కార్మికుల అక్రమ రవాణా, అవయవ విక్రయాలు, సామాజిక మాధ్యమాల ద్వారా జరుగుతున్న మోసాలపై కూడా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రచార మాధ్యమ అధికారి అశోక్ రెడ్డి, శిశు సంక్షేమ అధికారి విశ్వజ, స్వాతి, ఆహార పంపిణీ సమన్వయకర్త కమలాకర్, జిల్లా సముదాయ సమన్వయకర్త తేజస్వి, పరిశీలనా దళాలు, సెలయోజిత పరీక్ష దళాలు, పరిచారకులు పాల్గొన్నారు.






# వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని సందర్శించిన రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి

- మొదటిసారి వనపర్తి నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా మంత్రి కి సన్మానం
- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**



రాష్ట్ర మంత్రి మరియు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి వనపర్తి జిల్లా పార్టీ కార్యాలయాన్ని గురువారం సందర్శించారు. అనంతరం ఎఐసిసి కార్యదర్శి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి జిల్లెల్ల చిన్నారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది . స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కావలసిన అంశాలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య ,ఏ జి పి మాజీ పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్ ఎండి బాబా పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెద్దమందడి మండల అధ్యక్షులు పెంటన్న యాదవ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగి వేణు, కొండన్న, గోవర్ధన్ సహదేవుడు జానంపేట నాగరాజు, వెంకటేశ్వర రెడ్డి ,రాగి అక్షయ్ ఎన్ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు రోహిత్ వాకిటి, బాలరాజు, విజయ్ గౌడ్ రాములు, రామరాజు, రమేష్, బి విష్ణుచీర్ల, రాజేష్, నందిమల్ల సందీప్, రాములు, అబ్దుల్లా, పిట్టల శ్రీను, బజార్ లక్ష్మయ్య, ధరపోగు శివ, తదితరులు ఘనంగా సన్మానించడం జరిగింది.

# తెలంగాణ యూనివర్సిటీలో గడ్డం లింగస్వామికి బంగారు పతకం

**నిజామాబాద్, తెలంగాణ ముచ్చట్లు:**



తెలంగాణ విశ్వవిద్యాలయం ద్వితీయ స్నాతకోత్సవంలో పీజీ తెలుగు విభాగంలో విశిష్ట ప్రతిభ కనబర్చిన గడ్డం లింగస్వామి బంగారు పతకం అందుకున్నారు. యూనివర్సిటీ టాపర్‌గా నిలిచిన గడ్డం లింగస్వామికి రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, సిఎస్ఐఆర్ మాజీ డైరెక్టర్ చంద్ర శేఖర్ చేతుల మీదుగా ఈ పురస్కారం లభించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చిత్తశుద్ధితో కృషి చేస్తే ఏదైనా సాధ్యం అని పేర్కొన్నారు. తన విజయం వెనక తల్లిదండ్రుల రెక్కల కష్టం ఉన్నదని లింగస్వామి అన్నారు. స్నాతకోత్సవ కార్యక్రమంలో ఉపకులపతి ఆచార్య యాదగిరి రావు, వైస్ ప్రిన్సిపాల్, హెచ్ఓడి లక్ష్మణ చక్రవర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరి, ఆచార్యులు డా. కనకయ్య, డా. లావణ్య, పూర్వ విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర పరిస్థితిలో రక్తదానం చేసి ప్రాణాలు నిలిపిన కానిస్టేబుల్

**ఆసిఫాబాద్, తెలంగాణ ముచ్చట్లు:**



కొమరం భీమ్ జిల్లా ఆసిఫాబాద్ మండలం దస్నాపూర్‌కు చెందిన గర్భిణి వైరాగడే మమత తీవ్ర రక్తహీనతతో ఆసిఫాబాద్ శ్రీనివాస ఆసుపత్రిలో అత్యవసర చికిత్స పొందుతోంది. ఈ పరిస్థితిలో ఆమెకు బిపాజిటివ్ రక్తం అవసరమయ్యింది.

ఈ సమాచారం తెలుసుకున్న సామాజిక కార్యకర్త మాడిశెట్టి ప్రశాంత్, ఆసిఫాబాద్ మండల కేంద్రం సందీప్‌నగర్‌కు చెందిన ఎ.ఆర్ కానిస్టేబుల్ మొరపుటాల ప్రశాంత్‌ను సంప్రదించగా, ఆయన తక్షణమే స్పందించి విధుల్లో ఉన్నప్పటికీ విలువైన సమయాన్ని కేటాయించి ఆసిఫాబాద్ రక్తనిధి కేంద్రంలో రక్తదానం చేశారు.

అవసర సమయంలో చూపిన ఈ సేవాభావం అభినందనీయమని స్థానికులు ప్రశంసించారు. రక్తదాత ప్రశాంత్‌కు బహుమతి లాంటి ధన్యవాదాలు తెలియజేశారు.




# రాష్ట్రంలోనే మొట్ట మొదటి డిజిటల్ లైబ్రరీని ప్రారంభించిన

- ఎంపీ డా మల్లురవి,ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి,తెలంగాణ ముచ్చట్లు:**

ప్రతి వ్యక్తికి గ్రంథాలయాలు జ్ఞాన నిధి కేంద్రాలుగా ఉపయోగపడతాయని నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డిలు అన్నారు.గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలో రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ లైబ్రరీని వారు ప్రారంభించారు. మారుతున్న కాలానుగుణంగా ఆధునికతను అందిపుచ్చుకునే రీతిలో ఈ డిజిటల్ లైబ్రరీని ఏర్పాటు చేశారని ఇందులో చదవడంతోపాటు వినటం కూడా జరుగుతుందన్నారు.ఈ ఆధునిక గ్రంథాలయాన్ని పూర్తిస్థాయిలో వనపర్తి నియోజకవర్గ పరిధిలోని యువత సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, డిసిసిపి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ చైర్మన్, జిల్లా గ్రంథాలయాల చైర్మన్ గోవర్ధన్ సాగర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల మేకల పెంపకందారుల సమస్యలపై తహసీల్దార్ కార్యాలయాల ముందు ధర్నాలు

-ఈ నెల 21,22న ధర్నాలు

**జనగామ, తెలంగాణ ముచ్చట్లు:**

గొర్రెల మేకల పెంపకందారుల సమస్యల పై ఈనెల 21, 22 తేదీలలో అన్ని మండల తహసీల్దార్ కార్యాలయాల ముందు ధర్నాలను జయప్రదం చేయాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం (జీఎంపీఎస్) జిల్లా కమిటీ పిలుపునిచ్చింది.

జిల్లా అధ్యక్షుడు మోటే దేవేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సాదం రమేష్ మాట్లాడుతూ, గతంలో ప్రభుత్వం ప్రతి సంవత్సరం మూడు సార్లు నట్టల నివారణకు మందులు, ఒక్కసారి పీపీఆర్, చీటుక వ్యాధుల వ్యాక్సిన్లు, పాడిపశువులకు అవసరమైన ఎద గోలిలు, ఇతర మందులు అందించేదని తెలిపారు. కానీ గత రెండు సంవత్సరాలుగా ఈ సేవలు నిలిచిపోయాయని, పశువుల హాస్పిటళ్లలో నిడిల్స్, మందులు లభ్యం కావడం లేదని విమర్శించారు.

గత ప్రభుత్వంలో గొర్రెల పంపిణీ కోసం డీడీలు తీసుకున్న వారిలో చాలామందికి వాపసు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని, ఇటీవల జిల్లా పశుసంవర్ధక శాఖ జేడీకి, అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదన్నారు.

ఈ నేపథ్యంలో సమస్యల పరిష్కారాన్ని డిమాండ్ చేస్తూ ఈనెల 21 (సోమవారం), 22 (మంగళవారం) తేదీలలో మండల తహసీల్దార్ కార్యాలయాల ఎదుట రెండు రోజులపాటు ధర్నాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

జిల్లాలోని అన్ని మండలాలలోని సొసైటీ అధ్యక్షులు, సంఘం సభ్యులు, మండల అధ్యక్షులు, కార్యదర్శులు అంతా సమన్వయంతో పనిచేసి అధిక సంఖ్యలో గొర్రెల కాపరులు ధర్నాల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సంఘం విజ్ఞప్తి చేసింది.






# మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

- పరకాల శాసన సభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి
- నియోజకవర్గ మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ, కొత్త రేషన్ కార్డుల పంపిణీ

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు అందిస్తున్న వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించాలని పరకాల శాసన సభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.గురువారం పరకాల సమీపంలోని మహాదేవ కాన్వెన్షన్ మంటపంలో ఇందిరా మహిళా శక్తి ఉత్సవాల భాగంగా పరకాల నియోజకవర్గంలోని మహిళా సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాల పంపిణీ, పరకాల, నడికూడ మండలాలకు చెందిన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని శాసన సభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల జిల్లా కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, పరకాల శాఖాధికారి డాక్టర్ నారాయణ, జిల్లాల గ్రామాభివృద్ధి అధికారులు మేన శ్రీను, కౌసల్య దేవి ఇతరులతో కలిసి దీపప్రజ్వలన చేసి ప్రారంభించారు.బ్యాంకు అనుసంధానిత రుణాల ద్వారా 2024-25 సంవత్సరానికి రూ. 118 కోట్లు, 2025-26 సంవత్సరానికి రూ. 17 కోట్లు, వడ్డీ లేని రుణాల్లో 2024-25 సంవత్సరానికి రూ. 3.85కోట్లు, 2025-26సంవత్సరానికి రూ. 78 లక్షలు, రుణ బీమా కింద 34క్లెయిమ్‌లు



పరిష్కరించి రూ. 30.26 లక్షలు, ప్రమాద బీమాలో ఆరు క్లెయిమ్‌లు పరిష్కరించి రూ. 60 లక్షల చెక్కులను, అలాగే గీసుకొండ, సంగెం మండలాలకు సంబంధించిన వడ్డీ లేని రుణాలు రూ. 6.78 కోట్లు, బ్యాంకు అనుసంధానిత రుణాలు రూ. 13.42 కోట్ల చెక్కులను మహిళా సంఘాలకు శాసన సభ్యులు, అధికారులు అందజేశారు.

ఈ సందర్భంగా రేవూరి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ, గతంలో మహిళలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, నేడు వివిధ రంగాల్లో రాణిస్తున్నారని పేర్కొన్నారు. అధికారి పదవుల నుంచి వ్యోమగాముల వరకు మహిళలు తమ ప్రతిభను చాటుతున్నారని అన్నారు. మహిళలు అవకాశం వచ్చినపుడు దానిని ఉపయోగించుకుని ఆర్థికంగా ఎదగాలని, రాష్ట్ర ప్రభుత్వం అందుకు సహకరిస్తోందని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ముందుకెళ్తున్నారని చెప్పారు. ఉపాధి కల్పనకు దోహదపడే మహిళా పాలిత పాడి పరిశ్రమలు, నైపుణ్య అభివృద్ధి కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కుట్టు శిక్షణ కేంద్రాల వినియోగంతో పాటు మహిళలను స్వయం ఉపాధి వ్యాపారాలవైపు నడిపిస్తున్నామని వివరించారు. 32 కోట్ల వ్యయంతో మహిళా పాలిత పాడి పరిశ్రమ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.

ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, వడ్డీ లేని రుణాలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నదని వివరించారు. 3238 మహిళా సంఘాలకు కోట్ల రూపాయల రుణాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పాకాల మహిళా బ్యాంకు విజయవంతమైన మాదిరిగా ప్రతి మండలానికి ఒక మహిళా బ్యాంకు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని, పరకాల నియోజకవర్గంలో త్వరలో మహిళా పాడి పరిశ్రమ, నైపుణ్య అభివృద్ధి కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, అలాగే పెట్రోలు పంపుల స్థలాల గుర్తింపు ప్రక్రియ ప్రారంభించామని పేర్కొన్నారు.సెర్ప్ సంస్థ అధికారి రజిత మాట్లాడుతూ మహిళా సంఘాలకు వేల కోట్ల బ్యాంకు రుణాలు అందుతున్నాయని, మహిళా సంఘాలలో లేని ఇతరులను సభ్యులుగా చేర్చాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న శాసన సభ్యులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులను శాలువాలతో సత్కరించారు.

రేషన్ కార్డుల పంపిణీ సందర్భంగా రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, పదేళ్ల తర్వాత రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను మంజూరు చేస్తోందన్నారు. బడుగు బియ్యం స్థానంలో మెత్తని బియ్యాన్ని అందజేస్తోందని, ప్రతి కుటుంబానికి ఇది లభిస్తుందని తెలిపారు.

ప్రజా ప్రభుత్వంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇళ్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతులకు భరోసా, రెండు లక్షల రుణ మాఫీ, యువతకు యువ వికాసం వంటి అనేక పథకాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు. పరకాల, నడికూడ మండలాల నుంచి 2483 లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు, గ్రామాభివృద్ధి అధికారులు, వివిధ మండలాల మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## నామాలపాడు ఈఎంఆర్ఎస్ టీచర్‌పై అసభ్య ప్రవర్తన ఆరోపణలు

- సస్పెన్షన్ చేయాలంటూ డిమాండ్

**బయ్యారం, తెలంగాణ ముచ్చట్లు:**

నామాలపాడు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో పని చేస్తున్న ఓ టీచర్ విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్ డిమాండ్ చేశారు.

గురువారం విలేకరులతో మాట్లాడుతూ వాసు నాయక్ మాట్లాడుతూ, ఉత్తర భారతదేశానికి చెందిన టీచర్లు ఈ పాఠశాలలో పనిచేస్తున్నారని, వారు గిరిజన విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. విషయాన్ని వెలికితీసే ప్రయత్నం చేస్తే, పై తరగతుల్లోకి పదోన్నతికి నిరాకరించగలమని విద్యార్థులను బెదిరిస్తున్నారని తెలిపారు.

అంతేకాక, ఈ పాఠశాలలో పని చేస్తున్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను తక్కువగా చూచే ధోరణి టీచర్లలో ఉందని, వారిలో పరస్పర విభేదాలు సృష్టిస్తున్నారని వాసు నాయక్ విమర్శించారు. ఇలాంటి ప్రవర్తనను ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ లు సహకరిస్తున్నారని ఆయన అభిప్రాయపడ్డారు.

ఇలాంటి టీచర్లను వెంటనే విధుల నుంచి తొలగించాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్, మండల అధ్యక్షుడు బాదావత్ నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## పెరుగుతున్న మహిళా ఐఏఎస్‌లు




**న్యూఢిల్లీ :** ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసుల (ఐఏఎస్)లో మహిళా అధికారుల ప్రాతినిధ్యం పెరుగుతోంది. గత సంవత్సరం అక్టోబరులో విడుదలైన డేటా ప్రకారం కేంద్ర ప్రభుత్వంలో 236 మంది జాయింట్ సెక్రటరీలు పనిచేస్తుండగా వారిలో 64 మంది%ా %అంటే 27 శాతం మహిళలే ఉండడం గమనార్హం. గత నెలలో కేంద్ర ప్రభుత్వం 1994 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అనురాధా ఠాకూర్‌ను ఆర్థిక వ్యవహారాల శాఖ (డీఈఏ) కార్యదర్శిగా నియమించింది. గతంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, ప్రణాళికా సంఘం మాజీ డిప్యూటీ ఛైర్మన్ మాంటెక్ సింగ్ అహ్లూవాలియా వంటి నిపుణులు ఈ బాధ్యతను నిర్వర్తించారు. ఇప్పుడు తొలిసారిగా ఈ ఉన్నత స్థాయి పదవిని ఓ మహిళ నిర్వహిస్తున్నారు. అయితే ఠాకూర్ వంటి వ్యక్తులు ఈ రోజులలో చాలా అరుదుగానే ఉంటారు. కేంద్రంలో ప్రస్తుతం ఉన్న 90 మంది కార్యదర్శులలో 16 మంది.. అంటే 18 శాతం మంది మాత్రమే మహిళలు. అయినప్పటికీ గతంతో పోలిస్తే ఈ సంఖ్య ఎక్కువగానే ఉన్నదని రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు గుర్తు చేశారు. 1982 బ్యాచ్‌కు చెందిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అరుణా శర్మ మాట్లాడుతూ అప్పట్లో మహిళా అధికారులు 1012 శాతానికి మించి లేరని చెప్పారు. ఇప్పుడు ఆరోగ్యం, కార్పొరేట్ వ్యవహారాలు, వినియోగ వ్యవహారాలు, సిబ్బందిశిక్షణ విభాగం, జల వనరులు, న్యాయ వ్యవహారాలు వంటి కీలకమైన పరిపాలనా విభాగాలకు మహిళా కార్యదర్శులే నేతృత్వం వహిస్తున్నారు.






# కాజీపేట రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ నిర్మాణ పురోగతిని సమీక్షించిన జిఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ

**కాజీపేట, తెలంగాణ ముచ్చట్లు:**

సికింద్రాబాద్ డివిజన్‌లోని కాజీపేట రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ నిర్మాణ పనుల పురోగతిని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ గురువారం స్వయంగా సందర్శించి సమీక్షించారు. ఈ తనిఖీలో డివిజనల్ రైల్వే మేనేజర్ భరతేష్ కుమార్ జైన్, ఇతర ఉన్నతాధికారులు ఆయనతో కలిసి పాల్గొన్నారు.

కాజీపేటలో నిర్మాణంలో ఉన్న నూతన మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ పనులను శ్రీవాస్తవ సమీక్షించారు. పనుల పురోగతిపై అధికారుల నుండి సమగ్ర నివేదికను స్వీకరించిన ఆయన, ప్రాజెక్ట్‌ను వేగంగా పూర్తి చేయాలని స్పష్టంగా సూచించారు. నిర్మాణ స్థలంలో భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా



అనే దానిపై ప్రత్యేక దృష్టి సారించి, సూపర్‌వైజర్లు, అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

అంతకుముందు, సికింద్రాబాద్ నుంచి కాజీపేట వరకు రియర్ విండో తనిఖీలో ఆయన ట్రాక్‌లు, సిగ్నలింగ్ వ్యవస్థల భద్రతను పరిశీలించారు. అలాగే యాదాద్రి, జనగాం రైల్వే స్టేషన్లను కూడా తనిఖీ చేసి, అమృత్ భారత్ స్టేషన్ పథకంలో చేపట్టిన పునరాభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు.

తర్వాత కాకతీయ రన్నింగ్ రూమ్‌ను సందర్శించిన శ్రీవాస్తవ, లోకో పైలెట్లతో మాట్లాడి అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కను నాటారు. కాజీపేట రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల సౌకర్యాలను సమీక్షించిన ఆయన, సర్క్యులేటింగ్ ఏరియా, సిబ్బంది లాబీ, రిలే గదులను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి జనరల్ మేనేజర్‌ను కలిగి, తన నియోజకవర్గానికి సంబంధించిన రైలు అభివృద్ధి విషయాలపై విజ్ఞాపనను సమర్పించారు. శ్రీవాస్తవ పర్యటనలో పలువురు ప్రజా ప్రతినిధుల నుండి అభ్యర్థనలు కూడా అందుకున్నట్లు సమాచారం.

## పాకిస్థాన్ సైనికులను హతమార్చిన బలూచ్ లిబరేషన్ ఆర్మీ

- కరాచీ నుంచి క్వెట్టాకు వెళుతున్న బస్సుపై దాడి చేసినట్లు వెల్లడి
- ఈ దాడిలో 27 మంది చనిపోయారన్న బలూచ్ లిబరేషన్ ఆర్మీ
- ఈ ఏడాది పాక్ నుంచి 45 వ్యూహాత్మక ప్రాంతాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడి

బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) గత రెండు రోజుల్లో 27 మందికి పైగా పాకిస్థాన్ సైనికులను హతమార్చినట్లు ప్రకటించింది. ఈ మేరకు బలూచ్ ఆర్మీ సామాజిక మాధ్యమాల ద్వారా వెల్లడిరచింది. బలూచ్ లిబరేషన్ ఆర్మీకి చెందిన ఫతే స్క్వాడ్ కలాత్‌లోని నిమ్రాగ్ క్రాస్ వద్ద సైనికులను తరలిస్తున్న ఒక బస్సును లక్ష్యంగా చేసుకొని దాడి చేసింది. ఈ దాడిలో 27 మంది సైనికులు మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. సైనిక దళాలు ఆ బస్సులో కరాచీ నుంచి క్వెట్టాకు వెళుతుండగా ఈ దాడి జరిగింది. కాగా, సైనికుల బస్సు వెంట సాయుధ కాన్వాయ్ ఉన్నప్పటికీ... బలూచ్ స్నైపర్లు ఆ కాన్వాయ్ ని లక్ష్యంగా చేసుకున్నారు. దాంతో ఆ కాన్వాయ్ అక్కడ్నించి సురక్షిత ప్రాంతానికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిరది. మరో ఘటనలో క్వెట్టాలోని హజార్‌గంజ్‌లో ఐఈడీ పేల్చిన బలూచ్ లిబరేషన్ ఆర్మీ మరో ఇద్దరు పాకిస్థాన్ సైనికులను హతమార్చింది. మంగళవారం కలాత్‌లోని ఖజినా ప్రాంతంలో మరో ఐఈడీ పేల్చి నలుగురు సైనికులను, బుధవారం గుజ్రో కౌర్ ఏరియాలో దాడి చేసి మరో ఆరుగురు సైనికులను హతమార్చినట్లు బలూచ్ లిబరేషన్ ఆర్మీ ప్రకటించింది. ఈ ఏడాది జనవరి నుంచి జూన్ మధ్యకాలంలో బలూచ్ లిబరేషన్ ఆర్మీ 286 దాడులు చేసింది. వీటిల్లో మూడు ఆత్మాహుతి దాడులు ఉన్నాయి. ఈ దాడులలో 700 మందికి పైగా మృతి చెందగా, 290 మందిని అదుపులోకి తీసుకున్నట్లు బలూచ్ లిబరేషన్ ఆర్మీ చెబుతోంది. ఈ ఏడాది ఒక రైలును హైజాక్ చేయడంతో పాటు, 45 వ్యూహాత్మక ప్రాంతాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది.



## న్యాయం!



అంతర్జాతీయ
న్యాయదినోత్సవాన
అంతర్జాతీయ
అన్యాయం గురించి
చెపుతున్నాను!

భక్తి మతం దేవుడు
ఒకనాటి అవసరాలు!

అజ్ఞానాంధయుగం లో
ఎటు విసిరేస్తే అటు
పడిపోయే మనుషులకు

భక్తి మతం దేవుడు
అనుబంధ సాహిత్యం
ఆనాడు అవసరమే!
ఇప్పుడు అవసరం లేదు

ప్రాధాన్యత ఇవ్వ వద్దు!

ధర్మం పట్ల భక్తిని
మానవత్వమేమతంగా
నిజాయితీ దేవుడిగా
ప్రచారం కావాలి!
ఇదే న్యాయసమ్మతం!

మతం పూజామందిరం
దాటి రాకూడదు!
మానవధర్మం కావాలి!
న్యాయం సామాజికం!
ఇలా ఉంటేనే న్యాయం!

కాలానుగుణధర్మం!
ధర్మానుగుణన్యాయం!

కాని నేడు దేవుణ్ణి భక్తిని
రాజకీయాలకు వాడటం
ఎంత అన్యాయం!

-తమ్మినేని
అక్కిరాజు
హైదరాబాద్

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# టైలరింగ్ శిక్షణతో మహిళలకు ఉపాధి అవకాశాలు

**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు:**

హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలం వంగపాడు గ్రామంలో నిరుపేద మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ ప్రారంభమైంది. ఎస్ఎంఎస్ సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ శిక్షణా కార్యక్రమాన్ని న్యాయ సేవాసాధికారత సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి క్షమా దేశ్ పాండే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వరంగల్ జిల్లాలో వస్త్ర పరిశ్రమ వేగంగా అభివృద్ధి చెందుతుండటంతో, మహిళలు టైలరింగ్ శిక్షణ పొందితే టెక్స్టైల్స్ పార్క్‌లలో ఉద్యోగ అవకాశాలు, స్వయం ఉపాధి



అవకాశాలు మెరుగ్గా లభిస్తాయని చెప్పారు. అందువల్ల ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. రెండో డివిజన్ కార్పొరేటర్ రవి నాయక్ మాట్లాడుతూ, నైపుణ్య శిక్షణకు అవసరమైన ప్రభుత్వం నుంచి సహకారాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ ట్రిబ్యునల్ సభ్యురాలు డాక్టర్ అనిత రెడ్డి మాట్లాడుతూ, ఇలాంటి శిక్షణలు మహిళలకు ఆత్మస్థైర్యంతో పాటు ఆర్థిక స్వావలంబనను కలిగిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎంఎం సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్లు బత్తుల కరుణ, ఎర్ర శ్రీకాంత్, ఫీల్డ్ కోఆర్డినేటర్ ఈసంపల్లి సుదర్శన్, ట్రైనర్ లత, మెడికల్ ఆఫీసర్ రవళి పాల్గొన్నారు. దాదాపు 30 మంది నిరుపేద మహిళలు, కౌమార బాలికలు ఈ శిక్షణలో పాల్గొన్నారు.

# రష్యాతో వ్యాపారం చేస్తే భారత్‌పై 100 శాతం సుంకం


ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధాన్ని ఆపేందుకు రష్యాను ఆర్థికంగా దెబ్బతీసేలా అమెరికా ప్రయత్నిస్తోంది. అందులో భాగంగా ఆ దేశంతో వ్యాపార సంబంధాలు కొనసాగిస్తున్న దేశాలపై సుంకాలు విధిస్తామని బెదిరింపులకు పాల్పడిరది. ఈ క్రమంలో మాస్కో వ్యాపార సంబంధాలు కొనసాగిస్తే 100 శాతం సుంకం విధిస్తామని భారత్‌తో సహా చైనా దేశాలను నాటో హెచ్చరించింది. నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టె అమెరికా సెనెటర్లతో సమావేశమయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చైనా అధ్యక్షుడు, భారత ప్రధాని , బ్రెజిల్ అధ్యక్షుడు, ఎవరైనా రష్యాతో వ్యాపారం చేస్తూ వారి నుంచి చమురు, గ్యాస్ కొనుగోలు చేస్తే తీవ్రంగా పరిగణిస్తాం. ఆయా దేశాలపై 100 శాతం సుంకం విధిస్తాం. మాస్కోలోని ఆ వ్యక్తి (పుతిన్‌ను ఉద్దేశిస్తూ) శాంతి చర్చలకు రాకపోతే పరిస్థితి తీవ్రంగా ఉంటుంది. మా పరిణా



మాలు ఈ దేశాలనూ తీవ్రంగా దెబ్బతీస్తాయి. కాబట్టి పుతిన్‌కు వెంటనే ఫోన్ చేసి శాంతి చర్చలను సీరియస్‌గా తీసుకోవాలని ఒత్తిడి తీసుకురండి. లేకుంటే మూడు దేశాలకు భారీ ఎదురుదెబ్బలు తగులుతాయి.'' అని హెచ్చరికలు చేశారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడుట్రంప్ ఉక్రెయిన్‌కు ఎయిర్‌డిఫెన్స్‌లు మాత్రమే కాకుండా క్షిపణులు భారీగా సరఫరా చేయనున్నారని వెల్లడిరచారు. ఇక రష్యాపై ట్రంప్ తీసుకుంటున్న చర్యలను యూఎస్ రిపబ్లికన్ సెనేటర్‌థామ్ టిల్లిస్ ప్రశంసించారు. కానీ 50 రోజుల వరకు సమయం ఇవ్వడం తనను ఆందోళనకు గురి చేస్తుందన్నారు. ఈ సమయంలో పుతిన్ యుద్ధంలో గెలవడానికి ప్రయత్నిస్తారన్నారు. హత్యలు చేసి, మరింత భూభాగాన్ని కాజేసి, ఆ తర్వాత శాంతి చర్చలకు వచ్చేందుకు ముందుకొస్తారన్నారు. ఇదిలా ఉండగా, ఉక్రెయిన్ యుద్ధం ముగింపు వ్యవహారంలో రష్యా వైఖరిపై ట్రంప్ సీరియస్‌గా ఉన్నారు. ఈ సందర్భంగా యుద్ధం ముగింపునకు 50 రోజుల్లో ఒప్పందం కుదుర్చుకోకపోతే పెద్ద ఎత్తున టారిఫ్‌లు విధిస్తామని మాస్కోను హెచ్చరించారు. అయితే ఈ బెదిరింపులను రష్యా కొట్టి పారేసింది. అదనపు ఆంక్షలను ఎదుర్కొనేందుకు తాము సన్నద్ధంగా ఉన్నట్టు ఆ దేశ విదేశాంగ శాఖ మంత్రి సెర్గెయ్ లావ్రోవ్ పేర్కొన్నారు.







# అలస్కాలో భారీ భూకంపం..

అలస్కా రాష్ట్రంలోని ఆలూషియన్ ద్వీపకల్పం సమీపంలో భారీ భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 7.3 నమోదైనట్లు యుఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది. ఈ భూకంప కేంద్రం శాండ్ పాయింట్‌కు దక్షిణంగా 54 మైళ్ల (87 కిలోమీటర్లు) దూరంలో.. ఎపిసెంటర్ 12.5 నుండి 20.1 కిలోమీటర్ల లోతులో ఉన్నట్లు యుఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది. ఈ భారీ భూకంపం సంభవించిన వెంటనే, దక్షిణ అలస్కా, అలస్కా ద్వీపకల్పంలోని కోడియాక్, కోల్డ్ బే, హోమర్ వంటి ప్రాంతాలకు సునామీ హెచ్చరిక జారీ చేశారు. ఈ హెచ్చరిక 700 మైళ్ల సుదీర్ఘ తీరప్రాంతంలో, కెన్నెడీ ఎంట్రన్స్ (హోమర్‌కు 40 మైళ్ల దక్షిణపశ్చిమం) నుండి యునిమాక్ పాస్ (ఉనలస్కాకు 80 మైళ్ల ఈశాన్యం) వరకు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. నేషనల్ సునామీ వార్నింగ్ సెంటర్ ఈ హెచ్చరికను కొన్ని గంటల తర్వాత సునామీ అడ్వైజరీగా డౌన్‌గ్రేడ్ చేసింది. ఆ తర్వాత సుమారు 2:43 %వీ% స్థానిక సమయంలో హెచ్చరికను పూర్తిగా రద్దు చేసినట్లు తెలుస్తుంది. అయితే ఈ భారీ భూకంపం ధాటికి పెద్ద ఎత్తున కుదుపులు రాగా.. స్థానికంగా ఉన్న ప్రజలు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. వెంటనే ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీసినట్టు తెలుస్తుండగా.. ఈ భారీ భూకంపం ప్రభావంపై ఎటువంటి సమాచారం అందుబాటులోకి రాలేదు.

# ఇజ్రాయిల్ ఓ క్యాన్సర్ కణితి లాంటిది

అమెరికా, ఇజ్రాయిల్‌లపై ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇజ్రాయిల్ నేరాల్లో అమెరికా భాగస్వామి అని మండిపడ్డ ఆయన.. టెల్ అవీవ్ ఓ క్యాన్సర్ కణితి వంటిదన్నారు. వాషింగ్టన్ చెప్పుచేతల్లో నడుచుకుంటుందని ధ్వజమెత్తారు. ఇజ్రాయిల్‌తో కాల్పుల విరమణ ఒప్పందం జరిగి, అటు అమెరికాతో అణు చర్చలు జరపనున్న వేళ సుప్రీం లీడర్ ఈ విధంగా స్పందించారు. అమెరికా, ఇజ్రాయిల్‌తో గొప్పగా పోరాటం చేశామన్న సుప్రీం లీడర్.. మళ్లీ ఎలాంటి దాడులు జరిగినా దీటుగా ప్రతిస్పందించేందుకు ఇరాన్ సిద్ధంగా ఉందన్నారు. ఇటీవల 12 రోజుల పాటు జరిగిన యుద్ధంలో జోక్యం చేసుకున్న అమెరికా.. ఇరాన్‌లో అణు కేంద్రాలే లక్ష్యంగా దాడులు జరిపిన సంగతి తెలిసిందే. అదే సమయంలో ఇరాన్‌కు చెందిన అనేక మంది అణు శాస్త్రవేత్తలు, వందలాది మంది పౌరులను



నెతన్యాహు సైన్యం అంతమొందించింది. మొత్తంగా దాదాపు 1060 మంది చనిపోయినట్టు అంచనా. వీటికి ప్రతిస్పందనగా ఇరాన్ కూడా ఇజ్రాయిల్‌పై డ్రోన్లు, క్షిపణులతో దాడులు జరిపింది. ఆ ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా దాడులు చేయడం, అనంతరం ఇజ్రాయిల్‌ఇరాన్‌లు కాల్పుల విరమణకు అంగీకరించిన విషయం తెలిసిందే.

# గాజాలో ఆహార కేంద్రం వద్ద తొక్కిసలాట

దక్షిణ గాజాలో జీహెచ్‌ఎఫ్ ఆహారం పంపిణీ చేస్తున్న కేంద్రాల వద్ద తాజాగా జరిగిన మారణహోమంలో 21మంది పాలస్తీనియన్లు మరణించారు. వీరిలో చాలామంది తొక్కిసలాటలోనే చనిపోయినట్టు తెలుస్తోంది. ఖాన్ యూనిస్ నగరంలోని రేషన్ సెంటర్ వద్ద బుధవారం ఉదయం ఈ సంఘటన చోటు చేసుకుంది. సాయుధులైన ఆందోళనకారులే ఈ సంఘటనకు బాధ్యులని జీహెచ్‌ఎఫ్ చేసిన ఆరోపణలను గాజా ఆరోగ్య శాఖ తీవ్రంగా ఖండిరచింది. జీహెచ్‌ఎఫ్ కేంద్రం వద్ద బుధవారం 21మంది పాలస్తీనియన్లు మృతిచెందగా, వారిలో తొక్కిసలాట కారణంగా 15మంది చనిపోయారని,, ఆహారం కోసం వచ్చిన వారిపై బాష్పవాయు గోళాలను ప్రయోగించడంతో ఊపిరాడక ఉక్కిరిబిక్కిరై మరికొంతమంది చనిపోయారని గాజా ఆరోగ్య శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. మొదటిసారిగా ఆహార పంపిణీ కేంద్రాల వద్ద తొక్కిసలాటలో ఊపిరాడక మరణాలు సంభవించాయని ఆ ప్రకటన పేర్కొంది. అక్కడున్న గుంపుపై బాష్పవాయు గోళాలను ప్రయోగించడం తాము చూసినట్టు ప్రత్యక్ష సాక్షి తెలిపారు. దీంతో ఒక్కసారిగా గందరగోళ పరిస్థితులు నెలకొని తొక్కిసలాటకు దారితీసిందని చెప్పారు. ఆహారం కోసం సుదూర ప్రాంతాల నుంచి వ్యయ ప్రయాసలకోర్చి బాధితులు వచ్చారని, వారు వచ్చిన తర్వాత ఆహార కేంద్రం ప్రధాన గేటు కూడా మూసివేశారని, అది కూడా కొంత కారణమైందని నాజర్ ఆస్పత్రి వర్గాలు తెలిపాయి.



# జార్ఖండ్‌లో ఎన్‌కౌంటర్

## ఒక జవాన్, ఇద్దరు మావోయిస్టులు మృతి

**రాంచీ :** దేశంలో మావోయిస్టులపై కేంద్ర బలగాల అణచివేత కొనసాగుతున్నది. మొన్నటి వరకు కాల్పుల మోతలతో ఛత్తీస్‌గఢ్ అడవులు దద్దరిల్లాయి. తాజాగా జార్ఖండ్‌లో ఎన్‌కౌంటర్ చోటు చేసుకున్నది. ఈ ఘటనలో ఒక సీఆర్పీఎఫ్ జవాన్‌తో పాటు ఇద్దరు మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఇది బొకారో జిల్లాలోని అటవుల్లో ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయని పోలీసు అధికారులు చెప్పారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గోమియా పోలిస్‌స్టేషన్ పరిధిలోని బిర్‌హోర్‌డెరా అటవీ ప్రాంతంలో మావోయిస్టులు, సీఆర్పీఎఫ్ జవాన్లకు మధ్య ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. బుధవారం ఉదయం 5.30 గంటల ప్రాంతంలో ఇరు వర్గాల మధ్య కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు చనిపోయారు. సీఆర్పీఎఫ్ కోబ్రా బెటాలియన్‌కు చెందిన ఒక జవాన్ ప్రాణాలు కోల్పోయారని బొకారో జోన్ ఐజీ క్రాంతి కుమార్ గడిదేసి తెలిపారు. ఎన్‌కౌంటర్ తర్వాత కూడా ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతున్నదని బొకారో ఎస్పీ హర్విందర్ సింగ్ చెప్పారు.

# బోయింగ్ ఇంధన స్విచ్చుల్లో ఎలాంటి సమస్యల్లేవ్ :

అహ్మదాబాద్ విమాన దుర్ఘటన తర్వాత విమానాల భద్రతపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈనేపథ్యంలో బోయింగ్ విమానాల్లో ఇంధన స్విచ్చులపై తనిఖీ చేపట్టాలని అన్ని విమానయాన సంస్థలకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) గత సోమవారం ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 21 నాటికి నిర్దిష్ట బోయింగ్ విమాన నమూనాల ఫ్యుయల్ కంట్రోల్ స్వీచ్‌ను తనిఖీ చేయాలని ఆదేశించింది. ఈమేరకు తనిఖీలు చేపట్టిన ఎయిరిండియా, తాము నడుపుతున్న బోయింగ్ విమానాల ఇంధన స్విచ్చులలో ఎలాంటి సమస్యలు లేవని వెల్లడిరచింది. మెయింటనెన్స్ షెడ్యూల్‌లో భాగంగా బోయింగ్ 7878 విమానంలో కంట్రోల్ మాడ్యూల్‌లను మార్చినట్టు పేర్కొంది. ''బోయింగ్ నిర్వహణ షెడ్యూల్ ప్రకారం మా అన్ని బోయింగ్ 7878 విమానాలు థొరెటల్ కంట్రోల్ మాడ్యూల్ రిప్లేస్‌మెంట్ చేశాం. ఎఫ్‌సీఎస్ ఈ మాడ్యూల్‌లో భాగం'' అని ఎయిర్ ఇండియా అధికారి ఒకరు తెలిపారు. వారాంతంలో మా ఇంజనీరింగ్ బృందం మా బోయింగ్ 787 విమానాలన్నింటిలోనూ ఎఫ్‌సీఎస్ లాకింగ్ మెకానిజంపై ముందు జాగ్రత్త తనిఖీలను ప్రారంభించింది. తనిఖీలు పూర్తయ్యాయి. ఎటువంటి సమస్యలు బయటపడలేదు'' అని అధికారి పేర్కొన్నారు. అంతకుముందు, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్‌లోని దాదాపు మొత్తం బోయింగ్ 737 మాక్స్ విమానాలను కూడా తనిఖీ చేశామని, ఎటువంటి సమస్యలు లేవని ఆ అధికారి తెలిపారు.



# రౌడీషీటర్ హత్యకేసులో బిజెపి ఎమ్ఎల్ఏ అరెస్టు

బెంగళూరు : మంగళవారం రాత్రి భారతీ నగర్‌లో రౌడీషీటర్ శివప్రకాష్ అలియాస్ బిక్లుశివును కారులో వచ్చిన ఆగంతకులు హత్య చేశారు. శివప్రకాష్ తల్లి ఎదుటే ఈ హత్య జరిగింది. మృతుడి తల్లి ఫిర్యాదుపై బీజేపీ ఎమ్ఎల్ఏ, మాజీ మంత్రి భారతి బసవరాజ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. శివప్రకాష్ తల్లి విజయలక్ష్మి తన ఫిర్యాదులో ఎనిమిది నుంచి తొమ్మిది మంది ఇనుపరాడ్లతో తన కుమారుడిని చావ బాదారని, శివప్రకాష్ స్నేహితుడు అడ్డుకోవడానికి ప్రయత్నించగా అతడిపై కూడా దాడి చేశారని ఆరోపించింది. తాను గట్టిగా అరవగానే చుట్టూ ఉన్న జనం వచ్చారని,హంతకులు తెల్లని స్కార్పియో వాహనం, టూవీలర్‌పై పరారయ్యారని పేర్కొంది. వారిని చూస్తే తాను గుర్తు పడతానని ఆమె పోలీసులకు చెప్పింది. డిజిపి డి దేవరాజ్, జాయింట్ కమిషనర్ రమేష్





బనోథ్, సంఘటన ప్రదేశాన్ని పరిశీలించారు. నిందితులు బసవరాజ్‌తోపాటు జగదీష్ , కిరన్, విమల్ , అనిల్ తదితరులపై పోలీసులు కేసు నమోదు చేశారు. బసవరాజ్‌ను ఎఫ్ఐఆర్‌లో ఐదో నిందితునిగా నమోదు చేశారు. ఫిబ్రవరి 11న కిటానూర్ లోని శివప్రకాష్ ఆస్తిని జగదీష్, కిరణ్ ఆక్రమించుకున్నారు. అక్కడ ఉన్న ఇద్దరు మహిళా సెక్యూరిటీ గార్డులను తరిమికొట్టారు. నిందితులు తన కుమారుడికి ఫోన్ చేసి బెదిరించేవారని విజయలక్ష్మి ఆరోపించింది.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# క్రికెట్ అభివృద్ధిపై దృష్టి..!

**హెచ్‌సీఏలో పారదర్శకతకు పెద్దపీట**

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ)లో ప్రస్తుతం నెలకొన్న గందరగోళ పరిస్థితులను చక్కదిద్దేందుకు అపెక్స్ కౌన్సిల్ కీలక నిర్ణయాలు తీసుకుంది. క్రికెట్ కార్యకలాపాలకు ఎలాంటి ఆటంకం కలుగకుండా సీజన్‌ను సాఫీగా నిర్వహించేందుకు కౌన్సిల్ తాజాగా సమావేశమైంది. ఫోర్జరీ, నిధుల దుర్వినియోగం విషయంలో అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు, కోశాధికారి సీజే శ్రీనివాసరావు అరెస్ట్ కావడం, కార్యదర్శి దేవరాజ్ పరారీలో ఉండటంతో హెచ్‌సీఏ కార్యకలాపాలు పూర్తిగా స్తంభించాయి. ఈ నేపథ్యంలో హెచ్‌సీఏ రాజ్యాంగంలోని 15(7)ను అనుసరించి అత్యవసర నిర్ణయాలు తీసుకునేందుకు ఉపాధ్యక్షుడు సర్దార్ దల్జీత్‌సింగ్‌ను తాత్కాలిక అధ్యక్షుడిగా నియమిస్తూ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. దీనికి తోడు సంయుక్త కార్యదర్శి బసవరాజు, కౌన్సిలర్ సునీల్‌కుమార్ అగర్వాల్, సీఏజీ నామినీ రాజశేఖర్ సభ్యులుగా హెచ్‌సీఏను ముందుకు నడిపించనున్నారు. ఫంక్షనల్ అపెక్స్ కౌన్సిల్‌లో తీసుకున్న నిర్ణయాలు ఇలా ఉన్నాయి. ప్లేయర్స్ ఫిర్యాదు చేసేందుకు మూడంచల మెకానిజమ్‌ను హెచ్‌సీఏ తీసుకొచ్చింది. దీని ప్రకారం ప్లేయర్లు ఫిజికల్ బాక్స్, టోల్‌ఫ్రీ లైన్, ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా తమ సమస్యలను హెచ్‌సీఏ దృష్టికి తీసుకువచ్చే అవకాశం కల్పించారు. ప్రతిభకు పెద్ద పీట వేస్తూ హెచ్‌సీఏ అకాడమీని పూర్తిగా ప్రక్షాళన చేస్తూ పూర్తి స్థాయి డైరెక్టర్, కోచింగ్ బృందాన్ని నియమించే ప్రక్రియను మొదలుపెట్టనున్నారు. హెచ్‌సీఏలో జరుగుతున్న కార్యకలాపాల గురించి ఎప్పటికప్పుడు బీసీసీఐకి తెలియజేయాలని నిర్ణయించారు. హెచ్‌సీఏ పరిధిలోని అన్ని మైదానాల్లో బయోమెట్రిక్ హాజరు విధానాన్ని అమలు చేయాలని సభ్యులు తీర్మానం చేశారు. ఖాళీ అయిన సీఈవో పోస్ట్‌కు దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 25 ఆఖరి తేదీగా ప్రకటించారు.

# ఇంగ్లండ్‌పై తొలి వన్డేలో భారత్ విజయం

- రాణించిన దీప్తి, రోడ్రిగ్స్
- సిరీస్‌లో 1-0తో ముందంజ




**సౌతాంప్టన్:** ఇంగ్లండ్ పర్యటనలో తొలి టీ20 సిరీస్ గెలిచి కొత్త చరిత్ర లిఖించిన జోష్‌లో ఉన్న భారత మహిళల జట్టు.. వన్డేల్లోనూ అదే జోరును కొనసాగించింది. ఇరు జట్ల మధ్య బుధవారం సౌతాంప్టన్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో టీమ్‌ఇండియా 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది. తద్వారా మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 10తో ముందంజ వేసింది. భారత బౌలర్లు కట్టడి చేయడంతో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 258 పరుగులు చేసింది. సోఫీ డంక్లీ (92 బంతుల్లో 83, 9 ఫోర్లు), దేవిడ్‌సన్ రిచర్డ్స్ (73 బంతుల్లో 53, 2 ఫోర్లు) ఇంగ్లిష్ జట్టును ఆదుకున్నారు. భారత బౌలర్లలో స్నేహ్ రాణా (2/31), క్రాంతి గౌడ్ (2/55) తలా రెండు వికెట్లు పడగొట్టగా తెలుగమ్మాయి శ్రీచరణి (1/46) ఒక వికెట్ తీసింది. ఇంగ్లండ్ నిర్దేశించిన 259 పరుగుల లక్ష్యాన్ని టీమ్‌ఇండియా 6 వికెట్లు కోల్పోయి 48.2 ఓవర్లలో 262 పరుగులు చేసింది. దీప్తిశర్మ(64 బంతుల్లో 62 నాటౌట్, 3 ఫోర్లు, సిక్స్) అర్ధసెంచరీకి తోడు జెమీమా రోడ్రిగ్స్(48) రాణించింది. ఆఖర్లో అమన్‌జ్యోత్‌కౌర్(20 నాటౌట్) ఆకట్టుకుంది. ఓపెనర్లు ప్రతీక రావల్ (36), స్మృతి మంధన (28) తొలి వికెట్‌కు 48 పరుగులు జోడిరచి శుభారంభాన్ని అందించారు. చార్లీ డీన్(252)కు రెండు వికెట్లు దక్కాయి.

**ఆరంభంలోనే కట్టడి :** అరంగేట్ర పేసర్ క్రాంతి గౌడ్ ధాటికి ఇంగ్లండ్.. 4 ఓవర్లకే రెండు కీలక వికెట్లు కోల్పోయింది. క్రాంతి.. తన తొలి ఓవర్లోనే ఓపెనర్ అమీ జోన్స్ (1)ను బౌల్డ్ చేయగా మరుసటి ఓవర్లో బ్యూమంట్ (5)ను లెగ్ బిఫోర్‌గా వెనక్కిపంపింది. కానీ ఆ దశలో కెప్టెన్ నటాలీ సీవర్ (41), ఎమ్మా లంబ్ (39) ఆతిథ్య జట్టును ఆదుకున్నారు. ఈ ఇద్దరూ మూడో వికెట్‌కు 71 రన్స్ జోడిరచారు. ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని విడదీయడానికి గాను హర్మన్‌ప్రీత్.. స్నేహ్ రాణాకు బంతినందించింది. రాణా వరుస ఓవర్లలో ఈ ఇద్దరినీ పెవిలియన్‌కు పంపి భారత్‌కు బ్రేక్‌నిచ్చింది. రాణా 19వ ఓవర్లో లంబ్.. మిడాఫ్ వద్ద హర్మన్‌ప్రీత్‌కు క్యాచ్ ఇచ్చింది. ఆమెనే వేసిన 21వ ఓవర్లో సీవర్ ఇచ్చిన క్యాచ్‌ను మిడ్ వికెట్ వద్ద జెమీమా అద్భుతంగా అందుకుంది.

**డంక్లీ, రిచర్డ్స్ పోరాటం :** 97 పరుగులకే 4 వికెట్లు కోల్పోయిన ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌ను మిడిలార్డర్ బ్యాటర్లు డంక్లీ, రిచర్డ్స్ మళ్లీ నిలబెట్టారు. ఈ ఇద్దరూ భారత బౌలర్లను దీటుగా ఎదుర్కొని ఇంగ్లిష్ జట్టుకు గౌరవప్రదమైన స్కోరును అందించడంలో కీలక పాత్ర పోషించారు. అర్ధ శతకం తర్వాత రిచర్డ్‌స్‌ను.. శ్రీచరణి బౌలింగ్‌లో రిచా ఘోష్ స్టంపౌట్ చేసినా ఎకిల్‌స్టోన్ (23లి) అండతో డంక్లీ.. ఆ జట్టు స్కోరును 250 పరుగుల మార్కును దాటించింది.

**సంక్షిప్త స్కోర్లు**


ఇంగ్లండ్: 50 ఓవర్లలో 258/6 (డంక్లీ 83, రిచర్డ్స్ 53, స్నేహ 2/31, క్రాంతి 2/55)బీ భారత్: 48.2 ఓవర్లలో 2626 (దీప్తిశర్మ 62 నాటౌట్, రోడ్రిగ్స్ 48, డీన్ 252, ఎకల్‌స్టోన్ 134)




# దక్షిణాఫ్రికాపై న్యూజిలాండ్ విజయం

**హరారే:** జింబాబ్వేలో జరుగుతున్న ముక్కోణపు టీ20 సిరీస్‌లో న్యూజిలాండ్ ఆడిన తొలి మ్యాచ్‌లోనే గెలుపు బోణీ కొట్టింది. బుధవారం హరారే స్పోర్ట్స్ క్లబ్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో కివీస్.. 21 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాను ఓడిరచింది. న్యూజిలాండ్ నిర్దేశించిన 174 పరుగుల ఛేదనలో సఫారీలు 18.2 ఓవర్లలో 152 పరుగులకే ఆలౌట్ అయ్యారు. డెవాల్డ్ బ్రెవిస్ (35), జార్జ్ లిండె (30) పోరాడారు. మొదట బ్యాటింగ్ చేసిన కివీస్.. 9.3 ఓవర్లలో 70 పరుగులకే ఐదు కీలక వికెట్లు కోల్పోయినా మూడో స్థానంలో వచ్చిన టిమ్ రాబిన్సన్ (57 బంతుల్లో 75, 6 ఫోర్లు, 3 సిక్స్‌లు), బెవాన్ జాకబ్స్ (44) ధాటిగా ఆడటంతో ఆ జట్టు నిర్ణీత ఓవర్లలో 173/5 స్కోరు చేసింది. రాబిన్సన్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

# జులై 23 నుంచి మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో నాల్గవ టెస్ట్...




భారత్‌తో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇంగ్లాండ్ ప్రస్తుతం 21తో ఆధిక్యంలో కొనసాగుతోంది. శుభ్‌మాన్ గిల్ నేతృత్వంలోని భారత జట్టు జులై 23 నుంచి మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో నాల్గవ టెస్ట్ ఆడనుంది. ఇక్కడ టీమిండియా రికార్డ్ చాలా పేలవంగా ఉంది. లార్డ్‌స్‌లో జరిగిన ఉత్కంఠభరితమైన టెస్ట్‌లో భారత జట్టు 22 పరుగుల తేడాతో ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. ఇప్పుడు సిరీస్‌ను మరోసారి సమం చేయాలంటే, టీమ్ ఇండియా ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో జరిగే ఈ మ్యాచ్‌ను ఎలాగైనా గెలవాలి. ఈ మైదానంలో భారత జట్టు టెస్ట్ రికార్డును చూసి అభిమానులు ఆశ్చర్యపోతున్నారు.

**ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో టీం ఇండియా రికార్డ్.. :** 1936లో ఈ ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానంలో భారత జట్టు తన తొలి టెస్ట్ మ్యాచ్ ఆడిరది. ఇది డ్రాగా ముగిసింది. ఇప్పటివరకు ఇక్కడ మొత్తం 9 టెస్ట్‌లు ఆడిన టీమిండియా ఒక్కదానిలోనూ గెలవలేదు. ఇందులో నాలుగు మ్యాచ్‌లు ఓడిపోగా, ఐదు మ్యాచ్‌లు డ్రా అయ్యాయి. భారత జట్టు చివరిసారిగా 2014 ఆగస్టులో ఈ మైదానంలో టెస్ట్ మ్యాచ్ ఆడిరది. అందులో ఇన్నింగ్స్ 54 పరుగుల తేడాతో ఓటమి పాలైంది.

**11 సంవత్సరాల తర్వాత అడుగుపెట్టిన భారత్.. :** దాదాపు 11 సంవత్సరాల తర్వాత టీం ఇండియా ఇక్కడ టెస్ట్ ఆడనుంది. అంటే, ప్రస్తుత భారత జట్టులోని చాలా మంది సభ్యులకు మాంచెస్టర్ కొత్త అనుభవంగా ఉంటుంది. ఇంగ్లాండ్ ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో 84 టెస్టులు ఆడిరది. వాటిలో 33 గెలిచింది. 15 ఓడిపోయింది. 36 మ్యాచ్‌లు డ్రా అయ్యాయి. ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో అద్భుతమైన రికార్డు ఉన్న ఇంగ్లాండ్ అనుభవజ్ఞుడైన బ్యాట్స్‌మన్ జో రూట్‌ను ఆపడం భారత జట్టుకు చాలా ముఖ్యం.

**రూట్ నంబర్ 1 బ్యాట్స్‌మన్.. :** ఈ మైదానంలో జో రూట్ 11 టెస్ట్ మ్యాచ్‌ల్లో 978 పరుగులు చేశాడు. ఇందులో ఒక డబుల్ సెంచరీ, ఏడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇక్కడ అతని అత్యధిక స్కోరు 254 పరుగులు. లార్డ్‌స్‌లో తన 37వ టెస్ట్ సెంచరీ సాధించిన తర్వాత, రూట్ మరోసారి ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో ఇంగ్లాండ్ ఆశాకిరణంగా మారనున్నాడు. సిరీస్‌లో నిలవాలంటే టీమ్ ఇండియా నాల్గవ టెస్ట్ మ్యాచ్ గెలవడం చాలా ముఖ్యం. అదే సమయంలో, ఇంగ్లాండ్ జట్టు మరో విజయంతో సిరీస్‌లో తిరుగులేని ఆధిక్యాన్ని పొందుతుంది.

# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెరగనున్న జీతాలు..?




ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పబోతున్నట్లు తెలిసింది. 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. దీంతో వేతన సంఘం అమలు కోసం చాలా మంది ప్రభుత్వ ఉద్యోగులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ 8వ వేతన సంఘం ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, పెన్షన్లను గణనీయంగా పెంచేలా కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయనున్నట్లు తెలిసింది. ఏకంగా 30 నుంచి 34 శాతం వరకూ పెంచేలా కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసే అవకాశం ఉన్నట్లు అంచనాలు వెలువడుతున్నాయి. ఇది జనవరి 2026 లేదా 2027లో అమల్లోకి వచ్చే అవకాశం ఉందని బ్రోకరేజ్ సంస్థలు అంచనా వేస్తున్నాయి. 8వ వేతన సంఘం సిఫార్సుల వల్ల దాదాపు 44 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 68 లక్షల మంది పెన్షనర్లు లబ్ధి పొందనున్నారు. దీని వల్ల ప్రభుత్వ ఖజానాపై దాదాపు రూ.1.8 లక్షల కోట్ల అదనపు భారం పడే అవకాశం ఉంది. ప్రతి పదేళ్లకు ఒక వేతన సంఘాన్ని ఏర్పాటు చేస్తూంటారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల వేతన నిర్మాణాలను ఈ కమిషన్ సమీక్షించి సవరిస్తుంటుంది. నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం జనవరి 2016లో అమలులోకి తీసుకువచ్చిన 7వ వేతన సంఘం సిఫార్సులు ఈ ఏడాది డిసెంబర్ 31తో ముగియనున్నాయి. జనవరి 2016 డిసెంబర్ 2025 మధ్య ఏడో వేతన సంఘం 14 శాతం జీతాల పెంపును అమలు చేసిన విషయం తెలిసిందే.

# ఏఐతో వ్యాపార భవిష్యత్తుకు కొత్త దారి..!




టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ మరియు స్లోన్ మేనేజ్‌మెంట్ రివ్యూ కలిసి చేపట్టిన ఒక అధ్యయనం ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. పెద్ద సంస్థలలో మానవ నిపుణులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సమర్థవంతంగా ఎలా కలిసి పనిచేయగలవని ఈ పరిశోధన విశ్లేషిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా కంపెనీలు తమ కార్యకలాపాలను మెరుగుపరచుకోవడానికి ఏఐ సాంకేతికతపై పెద్ద ఎత్తున పెట్టుబడులు పెడుతున్న సమయంలో, ఏఐ వినియోగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులను ఈ అధ్యయనం లోతుగా పరిశీలించింది.


**పరిశోధన వివరాలు :** ఈ అధ్యయనం తయారీ, రిటైల్, బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, లైఫ్ సైన్సెస్, హెల్త్‌కేర్, ఇంధనం, కమ్యూనికేషన్స్, మీడియా, టెక్నాలజీ వంటి ఆరు కీలక రంగాలపై దృష్టి సారించింది. ఏఐని ఉపయోగించి కంపెనీలు తమ నిర్ణయాలను ఎలా మెరుగుపరుచుకుంటున్నాయో ఇది విశ్లేషించింది. జనరేటివ్ ఏఐ, ప్రిడిక్టివ్ ఏఐ సంప్రదాయ వ్యాపారాలలో గణనీయమైన మార్పులు తీసుకురాగలవని అధ్యయనం స్పష్టం చేసింది. సంయుక్తంగా ఒక సంవత్సరం పాటు ఈ పరిశోధనను నిర్వహించాయి. ఈ అధ్యయనంలో వాల్‌మార్ట్, మెటా, మాస్టర్‌కార్డ్, పెర్నాడ్ రికార్డ్ వంటి ప్రముఖ సంస్థల నిపుణులు తమ విలువైన అభిప్రాయాలను పంచుకున్నారు. ఏఐ కేవలం సలహాలు అందించే సాధనం నుండి వ్యాపారాలకు మార్గనిర్దేశం చేసే స్థాయికి ఎదుగుతోంది. అంటే, ఏఐ వ్యాపార పద్ధతులను మెరుగుపరచడమే కాకుండా, సరైన నిర్ణయాలు తీసుకోవడానికి అవసరమైన పూర్తి వివరాలను అందిస్తోంది. ఈ మార్పును వేగంగా స్వీకరించిన కంపెనీలు గణనీయమైన పురోగతి సాధించాయి. మానవ మేధస్సుకు ఏఐని జోడిరచడం ద్వారా కొత్త అవకాశాలు ఆవిష్కృతమవుతున్నాయని ఈ అధ్యయనం నొక్కి చెప్పింది. స్లోన్ మైఖేల్ ష్రేజ్ మాట్లాడుతూ, ''ఇంటెలిజెంట్ కోఆర్కిటెక్ట్స్ కేవలం నిర్ణయాల నుండి నేర్చుకోవడమే కాకుండా, నిర్ణయాలు తీసుకునే వాతావరణాన్ని కూడా మెరుగుపరచగలవు'' అని పేర్కొన్నారు.

# ఎన్‌ఐఆర్‌ఎంతో సిబీ మైనింగ్ ఎంవోయూ...

**కంట్రోల్డ్ బ్లాస్టింగ్ ప్రాజెక్టుల కోసం మైనింగ్ ఒప్పందం**

మైనింగ్, మౌలిక సదుపాయాల రంగంలో కంట్రోల్డ్ బ్లాస్టింగ్ టెక్నాలజీని ఉపయోగించడంలో ఓ ముందడుగు పడిరది. కేంద్ర గనుల మంత్రిత్వ శాఖ ఆధీనంలోని స్వతంత్ర పరిశోధన సంస్థ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రాక్ మెకానిక్స్ (ఎన్‌ఐఆర్‌ఎం), సిబీ మైనింగ్ అండ్ ఇన్‌ఫ్రా కలిసి దేశవ్యాప్తంగా ప్రాజెక్టుల లో సహకరించుకునేందుకు ఎంవోయూ కుదుర్చుకున్నాయి. సిబీ సంస్థ వ్యవస్థాపకుడు, ఎండీ సిబీ లూకోస్, ఎన్‌ఐఆర్‌ఎం డైరెక్టర్ (అదనపు ఛార్జ్) డాక్టర్ శ్రీపాద్ ఆర్ నాయక్‌లు ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ రెండు సంస్థలకు ఉన్న సాంకేతిక నైపుణ్యంతో దేశ వ్యాప్తంగా కీలకమైన ప్రాజెక్టులలో సురక్షితంగా, సరికొత్త సృజనాత్మక పద్ధతుల్లో బ్లాస్టింగ్ పరిషారాలు సుగమం కానున్నాయి. రాక్ ఇంజినీరింగ్, రాక్ మెకానిక్స్ లాంటి రంగాల్లో పేరుగాంచిన ఎన్‌ఐఆర్‌ఎం మైనింగ్, సొరంగాలు తవ్వడం, రవాణా, విద్యుత్తు తదితర రంగాల్లో పరిశోధన , కన్సల్టెన్సీ, శిక్షణ కార్యకలాపాలలో గత 35 ఏళ్లుగా సేవలందిస్తున్నది.

# కాగితం, నెట్‌వర్కింగ్ రంగాల్లో ఐపీవోల ఆరంభం




పర్యావరణ అనుకూల పేపర్‌ల తయారీలో ప్రత్యేకత కలిగిన సిల్వర్‌టన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, అలాగే నెట్‌వర్కింగ్ కేబుల్స్, సంబంధిత పరికరాల తయారీలో నిమగ్నమైన ఓరియంట్ కేబుల్స్ (ఇండియా) లిమిటెడ్ సంస్థలు తమ తొలి పబ్లిక్ ఆఫర్ (ఐపీవో) కోసం భారత మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి తమ ముసాయిదా ప్రాస్పెక్టస్ (డీఆర్‌హెచ్‌పీ)లను సమర్పించాయి. సిల్వర్‌టన్ ఇండస్ట్రీస్ రూ. 300 కోట్ల సమీకరణ లక్ష్యంతో ఐపీవోకు రానుండగా, ఓరియంట్ కేబుల్స్ రూ. 700 కోట్లు సేకరించాలని యోచిస్తోంది.

**సిల్వర్‌టన్ ఇండస్ట్రీస్ ఐపీవో వివరాలు :** సిల్వర్‌టన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ తన ఐపీవో ద్వారా రూ. 300 కోట్ల విలువైన కొత్త షేర్లను జారీ చేయనుంది. అదనంగా, ప్రస్తుతం షేర్లు కలిగిన వారు 3,22,00,000 షేర్లను ఆఫర్ ఫర్ సేల్ మార్గంలో విక్రయించనున్నారు. ఒక్కో షేరుకు రూ. 5 ముఖ విలువ నిర్ణయించారు. ఐపీవో నిధులలో రూ. 177.507 కోట్లను 14 మెగా వాట్ల వ్యర్థశక్తి క్యాప్టివ్ పవర్ ప్లాంట్, కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ స్థాపనకు వినియోగించనున్నారు. ప్రస్తుత తయారీ యూనిట్‌లో రీవైండర్, షీటర్ సామర్థ్యాలను పెంచడానికి, అంతర్గత వేర్‌హౌస్‌ల నిర్మాణానికి రూ. 34.639 కోట్లను కేటాయించనున్నారు. సుమారు రూ. 72 కోట్లను నిర్దిష్ట రుణాలను తీర్చడానికి, మిగిలిన మొత్తాన్ని కంపెనీ సాధారణ వ్యాపార అవసరాలకు ఉపయోగించుకోనుంది. సిల్వర్‌టన్ ఇండస్ట్రీస్ రిటైల్, కార్పొరేట్, విద్యాసంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలకు అవసరమైన రైటింగ్, ప్రింటింగ్ పేపర్, క్రాఫ్ట్ పేపర్, కప్‌స్టాక్ పేపర్ వంటి పర్యావరణ అనుకూల స్పెషాలిటీ పేపర్ ఉత్పత్తులను సరఫరా చేస్తుంది.

**ఓరియంట్ కేబుల్స్ లిమిటెడ్ ఐపీవో వివరాలు :** ఓరియంట్ కేబుల్స్ (ఇండియా) లిమిటెడ్ తమ ఐపీవో ద్వారా రూ. 700 కోట్ల నిధులను సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా రూ. 320 కోట్ల విలువైన కొత్త షేర్లను జారీ చేస్తారు. అలాగే, విక్రయించే వాటాదారులు రూ. 380 కోట్ల విలువైన షేర్లను ఆఫర్ ఫర్ సేల్ కింద విక్రయిస్తారు. ఒక్కో షేరు ముఖ విలువ రూ. 1గా నిర్ణయించారు. ఈ ఇష్యూ ద్వారా వచ్చే నిధులను తయారీ ప్లాంట్‌లో యంత్ర పరికరాల కొనుగోలు, నిర్మాణ పనుల కోసం దాదాపు రూ. 91.50 కోట్లను కేటాయిస్తారు. సుమారు రూ. 155.50 కోట్లను రుణాల చెల్లింపునకు వినియోగిస్తారు, మిగిలిన నిధులను సాధారణ కార్పొరేట్ అవసరాలకు ఉపయోగిస్తారు. కంపెనీ గత రెండు దశాబ్దాలుగా బ్రాడ్‌బ్యాండ్, టెలికాం, డేటా సెంటర్లు, పునరుత్పాదక ఇంధన రంగాలకు నెట్‌వర్కింగ్ కేబుల్స్, సొల్యూషన్స్, స్పెషాలిటీ పవర్, ఆప్టికల్ ఫైబర్ కేబుల్స్, ఇతర అనుబంధ ఉత్పత్తులను అందిస్తోంది.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్: బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# రాజా సాబ్ వెనక్కు తగ్గే ఛాన్సే లేదు



డిసెంబర్ 5 విడుదల కాబోతున్న ది రాజా సాబ్ డేట్ మారొచ్చనే ప్రచారం ఒక వర్గంలో మొదలు కావడంతో ప్రభాస్ ఫ్యాన్స్ అయోమయం చెందుతున్నారు. ఇప్పటికే పలు వాయిదాలకు లోనైన ఈ ప్యాన్ ఇండియా మూవీ చెప్పిన టైంకే రావాలని వాళ్ళ కోరిక. ఎవరు ఎలాంటి గాసిప్స్ మొదలుపెట్టినా రాజా సాబ్ రాకలో ఎలాంటి మార్పు ఉండదు. ఒకవేళ సంక్రాంతి ఆప్షన్ ఏమైనా చూస్తున్నారేమో అనే సందేహం రావొచ్చు. కానీ ఆ అవకాశం కూడా లేదు. ఎందుకంటే సోలో డేట్ వదిలేసి అనవసరంగా కాంపిటీషన్ లో దిగడం వల్ల ఓపెనింగ్స్ తో పాటు వసూళ్లు ఎఫెక్టవుతాయి. ప్రభాస్ వస్తాడని అందరూ తప్పుకోలేరుగా. ప్రాక్టికల్ గా చూస్తే డిసెంబర్ 5 బెస్ట్ డేట్. ఎందుకంటే అదే తేదీకి వచ్చిన పుష్ప 2 ది రూల్ రెండు వేల కోట్లకు దగ్గరగా వెళ్ళింది. పరిమిత మార్కెట్లతోనూ యానిమల్ డిసెంబర్ మొదటి వారంలో వచ్చి తొమ్మిది వందల కోట్లకు పైగా కొల్లగొట్టింది. ఇవి సోలోగా రావడం ఎంత పెద్ద మేలయ్యిందో డిస్ట్రిబ్యూటర్లను నిద్రలో లేపి అడిగినా చెబుతారు. ది రాజా సాబ్ కూడా ఇదే స్ట్రాటజీని ఫాలో కావాలని చూస్తోంది. ఎందుకంటే ఒకవేళ సంక్రాంతిని వెళదామనుకునా చిరంజీవి రావిపూడిల మెగా 157 బరిలోనే ఉంటుంది. డాకు మహారాజ్, గేమ్ ఛేంజర్ లను దాటుకుని సంక్రాంతికి వస్తున్నాంతో అనిల్ ఎంత పెద్ద హిట్టు కొట్టాడో చూశాం. రవితేజ కిషోర్ తిరుమల సినిమా, నవీన్ పోలిశెట్టి అనగనగా ఒక రాజు ఆల్రెడీ అఫీషియల్ గా బరిలో ఉన్నాయి. అసలైనది మరొకటి ఉంది. విజయ్ జన నాయగన్ పొంగల్ కే వస్తుంది. రాజా సాబ్ కనక పండగ సీజన్ కోరుకుంటే తమిళనాడు, కేరళలో విజయ్ వల్ల ప్రభాస్ ఓపెనింగ్స్, థియేటర్ పంపకాలు ప్రభావితం చెందుతాయి.



## 50 కోట్లు కాదు ఇంకా ఎక్కువే ఇవ్వొచ్చు

దర్శకుడు లోకేష్ కనగరాజ్ తాను కూలికి 50 కోట్ల రెమ్యునరేషన్ తీసుకున్నట్టు ఓపెన్ గా ఒక ఇంటర్వ్యూలో చెప్పడం అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది. మాములుగా స్టార్ డైరెక్టర్లు ఓపెన్ ప్లాట్ ఫార్మ్స్ మీద పారితోషికాల గురించి మాట్లాడరు. ఒకవేళ మీడియాలో ఏమైనా నెంబర్లు వచ్చినా మౌనంగా దాటేస్తారు తప్పించి ఔననో కాదనో చెప్పరు. కానీ లోకేష్ మాత్రం బాహాటంగా ఒప్పేసుకున్నాడు. అంతే కాదు లియో ఆరు వందల కోట్లు వసూలు చేసింది కాబట్టి ఇప్పుడు తాను తీసుకునే మొత్తాన్ని రెట్టింపు చేయడంలో తప్పేముందని అడిగాడు. మార్కెట్ డిమాండ్ ప్రకారమే తనకిస్తున్నారని వివరణ ఇచ్చాడు.లోకేష్ చెప్పిందాంట్లో పూర్తి లాజిక్ ఉంది. ఎందుకంటే కూలికి ఇంత క్రేజ్ రావడానికి కారణం కేవలం రజనీకాంత్ ఒక్కరే కాదు. ఒకవేళ ఇదే సినిమా ఇదే టైటిల్ తో దర్శకుడు ఏ వెంకట్ ప్రభునో లేదా లింగుస్వామినో అయ్యుంటే పరిస్థితి ఎలా ఉండేది. ఖచ్చితంగా ఇప్పుడున్న హైప్ లో సగం మాత్రమే ఉండేది. ఎందుకంటే రజని పేరు మీదే బిజినెస్ జరగడం లేదు. జైలర్ మినహాయించి పెద్దన్న, పేట, కాలా, కబాలి, 2.0 మన దగ్గర ఏమయ్యాయో అందరికీ తెలిసిందే. కానీ ఇప్పుడు లోకేష్ బ్రాండ్ తలైవర్ కు తోడవ్వడం వల్ల ఎక్కడ లేని అంచనాలు పెరిగిపోయి ప్రాజెక్టుకి అన్ని భాషల్లో క్రేజ్ వచ్చింది. ఈ లెక్కన లోకేష్ కనగరాజ్ అమీర్ ఖాన్ తో చేయబోయే మూవీకి వంద కోట్లకు పైగా తీసుకున్నా ఏ మాత్రం ఆశ్చర్యపోనక్కర్లేదు. కూలి బ్లాక్ బస్టర్ అయితే అంతకన్నా ఎక్కువ ఇచ్చినా షాకవ్వాల్సిన పని లేదు. రెండేళ్లు ఈ మూవీ కోసం కష్టపడిన లోకేష్ దీన్ని ప్యాన్ ఇండియాలో తీయాలనే తాపత్రయం చూపించకపోవడం మెచ్చుకోవాల్సిన విషయం.

## ఇండియన్ 3 మోక్షానికి రజనీకాంత్ చొరవ ?




లెజెండరీ హీరో అండ్ డైరెక్టర్ కమల్ హాసన్, శంకర్ లు ఎంత బ్యాడ్ ఫేజ్ లో ఉన్నారో చెప్పనక్కర్లేదు. ఇండియన్ 2, థగ్ లైఫ్ డిజాస్టర్లతో లోకనాయకుడు డీలా పడగా భారతీయుడు 2, గేమ్ ఛేంజర్ తో ఇండియన్ స్పిల్బర్గ్ తన భవిష్యత్తునే ప్రశ్నార్థకం చేసుకున్నారు. వీళ్ళిద్దరి కలయికలో పెండిరగ్ ఉండిపోయిన సినిమా ఒకటుంది. అదే ఇండియన్ 3. ఎప్పుడు ఎక్కడ రిలీజవుతుందో ఎవరికీ తెలియదు. కొందరు థియేటర్ అన్నారు, మరికొందరు ఓటిటి అన్నారు ఇంకొకరు అసలు వెలుగులోకి రాదన్నారు. ఇంత సందిగ్ధం మధ్యలో ఈ ప్యాన్ ఇండియా మూవీ మోక్షానికి రజనీకాంత్ చొరవ తీసుకున్నట్టు చెన్నై టాక్. తనకు బాగా కావాల్సిన లైకా ప్రొడక్షన్స్, శంకర్ తరఫున కమల్ హాసన్ తో మాట్లాడి వీలైనంత వేగంగా దీన్ని బయటికి తీసుకొచ్చేలా ఏర్పాట్లు చేసుకోమని ముగ్గురితో మాట్లాడి ఒప్పించారట. బ్యాలన్స్ ఉన్న షూటింగ్, రీ రికార్డింగ్, డబ్బింగ్ తదితర కార్యక్రమాలకు ఎలాంటి రెమ్యునరేషన్ డిమాండ్ చేయకూడదనే నిబంధనకు కమల్, శంకర్ ఇద్దరూ అంగీకరించినట్టు వినికిడి. రిలీజయ్యాక ఒకవేళ సినిమా బ్లాక్ బస్టర్ అయితే ముందు వచ్చిన నష్టాలన్నీ పోను ఎంతైతే మిగులుతుందో దాని నుంచి పారితోషికాలు తీసుకోవచ్చట. అధికారికంగా ఇదంతా బయటకు చెప్పలేదు కానీ కోలీవుడ్ వర్గాల్లో టాక్ ఉంది. నిజానికి అసలైన కథ ఇండియన్ 3లోనే ఉంది. కేవలం సీక్వెల్ క్రేజ్ మీద ఎక్కువ డబ్బు చేసుకునే ఉద్దేశంతో ఇండియన్ 2ని చుట్టేయడం దారుణమైన ఫలితాన్ని ఇచ్చింది. ఫలితంగా మూడో భాగం మీద కొంచెం కూడా క్రేజ్ లేకుండా పోయింది. ఇప్పుడు మార్గం సుగమం కావడం అభిమానులకు శుభ వార్తే. సేనాపతి ఉగ్రవాదిగా మారడానికి కారణాలు, బ్రిటిషర్లతో అతను చేసిన యుద్ధాలు తదితర చాలా అంశాలు ఇండియన్ 3లో ఉండబోతున్నాయి. అనిరుద్ రవిచందర్ అందించిన మెయిన్ సాంగ్స్ ఇందులో చూడచ్చు. కమల్ కు జోడిగా కాజల్ అగర్వాల్ దర్శనం కూడా పార్ట్ 3లోనే జరగనుంది. చూద్దాం ఇదెంతవరకు నిజమో.



## రత్నం హిట్టు కొట్టడం అత్యవసరం

హరిహర వీరమల్లు హిట్టవ్వాలనేది కంటెంట్ మీద ఆధారపడినప్పటికీ దీని గెలుపు పవన్ కళ్యాణ్ కంటే ఎక్కువ నిర్మాత ఏఎం రత్నంకు చాలా అవసరం. ఫ్యాన్స్ కోరుకుంటున్నది కూడా అదే. అయిదేళ్ల నిర్మాణం. లెక్కలేనన్ని వాయిదాలు. వందల కోట్ల ఖర్చు. ఎదురు చూడటంలోనే సంవత్సరాలు గడిచిపోయాయి. అడిగితే పవన్ ఒక కమర్షియల్ మూవీ అయినా సరేననే వారు. కానీ రత్నం లక్ష్యం అది కాదు. ఎప్పటికి మర్చిపోలేని ఒక విజువల్ గ్రాండియర్ ఇవ్వాలి. ఇప్పటిదాకా పవన్ కళ్యాణ్ చేయని జానర్ ని టచ్ చేయాలి. బాహుబలి లాంటి ల్యాండ్ మార్క్ మూవీ తన బ్యానర్ లో ఎప్పటికీ ఉండిపోవాలి. కరోనా బ్రేకులు, మధ్యలో సెట్లకు జరిగిన ప్రమాదాలు, దర్శకత్వం నుంచి క్రిష్ తప్పుకోవడం లాంటి ఎన్నో అవాంతరాలు వీరమల్లుని చాలా ఇబ్బంది పెట్టాయి. ఇంకో ప్రొడ్యూసర్ అయితే మధ్యలోనే చేతులు ఎత్తేసేవారేమో కానీ రత్నం మాత్రం తప్పుకోలేదు. అన్ని సిద్ధమనుకుని రిలీజ్ డేట్ ప్రకటించాక కూడా వాయిదా వేయాల్సి రావడం, విఎఫెక్స్ కంపెనీల చుట్టూ తిరగడం ఇలా మాములు నరకం చూడలేదు. ఆఖరికి నెల రోజుల క్రితం జూలై 24 డేట్ అనౌన్స్ చేశాక సైతం ఫ్యాన్స్ అనుమానంగా చూశారంటే ఈ ప్రాజెక్టు ఎన్ని ఆటుపోట్లు, అవమానాలకు గురయ్యిందో అర్థం చేసుకోవచ్చు. వాటికి సమాధానం చెప్పాలి. ఇంత జరిగినా రత్నం కాన్ఫిడెంట్ గా ఉన్నారు. తెలుగు రాష్ట్రాల హక్కులను గంపగుత్తగా అమ్మకుండా అడ్వాన్స్ పద్ధతి మీద స్వంతంగా రిలీజ్ చేసేందుకు నిర్ణయించుకున్నారట. కొన్ని ఏరియాలు మినహాయించి దాదాపు ఇదే చేస్తారని సమాచారం. ఇన్ని వాయిదాలు, రిస్కులు భరించి హరిహర వీరమల్లు ఎట్టకేలకు థియేటర్లలో అడుగు పెట్టనుంది.

## సగం బరువు దించేసుకున్న కింగ్డమ్



జూలై 31 విడుదల కానున్న కింగ్డమ్ బడ్జెట్ పరంగా చాలా పెద్ద ఒత్తిడిని ఎదురుకుంది. విజయ్ దేవరకొండ మార్కెట్ ని మించి వంద కోట్ల దాకా ఖర్చు పెట్టడం థియేట్రికల్ గా రిస్క్ అయ్యింది. ఎందుకంటే బ్లాక్ బస్టర్ టాక్ వస్తే ఓకే. లేదంటే లెక్కలు ప్రమాదంలో పడతాయి. కానీ అలాంటి టెన్షన్ లేకుండా ఓటిటి డీల్ యాభై కోట్లకు క్లోజ్ అయ్యిందని లేటెస్ట్ అప్డేట్. హక్కులు కొన్న నెట్ ఫ్లిక్స్ నాలుగు వారాల విండో కింద ఇంత మొత్తానికి అంగీకారం తెలిపినట్టు వినికిడి. ఇది ఎప్పుడో జరిగిన ఒప్పందమే అయినా తాజాగా వచ్చిన లీక్స్ ప్రకారం చూసుకుంటే రౌడీ బాయ్ మార్కెట్ కు ఇది పెద్ద మొత్తమనే చెప్పాలి. కింగ్డమ్ కు ఇంత క్రేజ్ రావడం వెనుక కారణాలున్నాయి. ఇది రెగ్యులర్ కమర్షియల్ మూవీ కాదు. పీరియాడిక్ సెటప్ లో శ్రీలంక శరణార్ధుల బ్యాక్ డ్రాప్ ని తీసుకుని దర్శకుడు గౌతమ్ తిన్ననూరి చాలా ఇంటెన్స్ గా తెరకెక్కించాడు. పైకి యాక్షన్ డ్రామాలా కనిపిస్తున్నా బలమైన బ్రదర్ సెంటిమెంట్ టచ్ చేసేలా ఉంటుందని యూనిట్ వర్గాల మాట. దీనికి తోడు అనిరుద్ రవిచందర్ సంగీతం రక్షణ కవచంలా నిలబడి యూత్ లో క్రేజ్ పెంచుతోంది. ఏ స్థాయి మ్యూజిక్ ఇచ్చాడనేది థియేటర్లలో తెలుస్తుంది కానీ సినిమా మీద బజ్ పెరిగేందుకు తన పేరు బయట రాష్ట్రాల్లో ట్రంప్ కార్డు అయ్యిందనేది వాస్తవం. ఇక మిగిలిన యాభై కోట్లను కింగ్డమ్ థియేటర్ల నుంచి వసూలు చేయాల్సి ఉంటుంది. కాకపోతే రెండు వారాల్లో ఆ టార్గెట్ పూర్తి చేయాలి. ఎందుకంటే కింగ్డమ్ వచ్చిన సరిగ్గా పధ్నాలుగు రోజులకు కూలి, వార్ 2 లు బాక్సాఫీస్ మీద అటాక్ చేస్తాయి. అప్పటికంతా విజయ్ దేవరకొండ తన లక్ష్యాన్ని చేరుకుంటే రిలాక్స్ అవ్వొచ్చు.

## డిఫరెంట్ కాన్సెప్ట్‌తో..



వైరల్ షార్ట్ ఫిల్మ్‌గా పేరొందిన 'ఆ గ్యాంగ్ రేపు', దానికి సీక్వెల్‌గా రూపొందిన 'ఆ గ్యాంగ్ రేపు 2' షార్ట్ ఫిల్మ్‌ను తెరకెక్కించిన టీమ్ నుండి రాబోతున్న మరో క్రైమ్ థ్రిల్లర్ 'ఆ గ్యాంగ్ రేపు 3'. త్వరలోనే ప్రముఖ ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. ఈ నేపథ్యంలో ట్రైలర్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది.ఈ సందర్భంగా దర్శకుడు యోగేష్ కుమార్ మాట్లాడుతూ,'2015లో అనుకోకుండా నేను చేసిన చిన్న ప్రయత్నం వైరలై, మంచి గుర్తింపు తెచ్చింది. 'గ్యాంగ్ రేపు 2ః కూడా హిట్ అయ్యింది. నా స్నేహితుడు ఈ సినిమాను ప్రొడ్యూస్ చేశారు. డిఫరెంట్ కాన్సెప్ట్‌తో చేసిన ఈ సినిమా బ్లాక్‌బస్టర్ అవుతుంది. అందర్నీ అలరించే సన్నివేశాలు ఈ చిత్రంలో చాలా ఉంటాయి' అని అన్నారు. నిర్మాత మాట్లాడుతూ 'ట్రైలర్‌లోనే దర్శకుడి విజన్ అర్థమైపోతుంది. మంచి టీమ్‌తో చేసిన సినిమా ఇది. అందరూ హార్డ్ వర్క్‌తో చేసిన ఈ సినిమా తప్పకుండా విజయవంతం అవుతుంది' అని నిర్మాత నోక్షియస్ నాగ్స్ అన్నారు. నరేన్ అన్నసాగరం, ప్రీతి సుందర్, సందీప్ సాండిలియా, దయానంద్ రెడ్డి, మహిపాల్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి బ్యానర్: సహచర ప్రొడక్షన్స్, నిర్మాత: నోక్షియస్ నాగ్స్, దర్శకుడు: యోగేష్ కుమార్, డీఓపీ: నాని ఐనవల్లి, సంగీతం: కబీర్ రఫీ, ఎడిటర్: అనిల్ కుమార్ జల్లు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in